బచ్చన్నపేట ఎస్సైగా బండి శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట నూతన ఎస్సైగా బండి శ్రావణ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన నవీన్ కుమార్ సస్పెండ్‌కు గురికాగా గురువారం మండల కేంద్రంలోని పోలిస్‌స్టేషన్‌లో ఆయన బాధ్యతలు చేప ట్టిన అనంతరం ఆయన మాట్లాడారు. మండల ప్రజలు పోలిస్ స్టేషన్‌కు వస్తే నేరుగా నన్ను కలవాలని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

శుక్రవారం 30 జూన్ 2023

బావిలో దూకి మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని సీత్యాతండా గ్రామానికి చెందిన గుగులోతు వీరన్న అతని భార్య సుజాత ఇద్దరు గొడవపడగా మనస్తాపానికి చెందిన సుజాత(43) ఇంటిలో నుంచి వెళ్లి బుధవారం రాత్రి గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. సుజాతను వెంబడించిన వీరన్న బావిలో దూకిన సుజాతను చూసి గ్రామస్తులకు సమాచారమిచ్చాడు.ఈ విష యాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్సై మునావత్ రమేశ్ సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందిని రప్పించారు. బావిలో నీళ్ళు ఎక్కువగా ఉండే సరికి గ్రామస్తుల సహకారంతో మోటార్లతో నీటిని తోడే చర్యలు చేపట్టి సుజాత మతదేహాన్ని గురువారం బావిలోంచి వెలికి తీసి పంచనామా నిర్వహించారు.



ఆయకట్టు చివరి భూములకు

సాగునీరు అందించాలి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

లక్నవరం చెరువు ప్రధాన కాలువల ఆయకట్టు చివరి భూములకు కూడా సాగునీరు సమద్ధిగా అందాలని ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క అన్నారు. గురువారం మండలంలోని గాంధీ నగర్ నీటిపారుదల శాఖ డి ఈ సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాంపూర్ కాలువ మరమత్తు పనులను ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించి మాట్లాడారు. లక్నవరం ప్రధాన కాలువలైన శ్రీరాంపతి, కోట, ప్రాజెక్ట్, నర్సింహుల కాలువలు నీటి ఉధతి తట్టుకోలేక గండ్లు పడి, కాలువల పక్కన ఉన్న పంట పొలాలు వరదల వల్ల నష్టం వాటిల్లిందని అన్నారు. దూరాన ఉన్న పంట పొలాలకు గండ్లు పడి సాగు నీరు అందక ఎండిపోతున్నాయని అన్నారు. దీంతో రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. కలెక్టర్ దష్టికి తీసుకువెళ్ళి, లక్నవరం ప్రధాన కాలువల మరమ్మత్తుకు కోటి రూపాయల నిధులు మంజూరు చేశారని అన్నారు. కోట, ప్రాజెక్ట్ కాలువలకు కల్వర్టులు నిర్మించడానికి అనుమతి తీసుకున్నామన్నారు. గండ్లు పడి నీటి ఉధతి వల్ల పంట కొట్టుకుపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు. ప్రధాన కాలువలు తవ్వేటప్పుడు రైతులు భూమి నష్టపోవాల్సి వచ్చిందని భూ నిర్వాసితులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లక్నవరం చెరువు కింద సుమారు కొన్ని వేల ఎకరాల పంట సాగు అవుతున్నదని, లక్నవరం చెరువులోకి గోదావరి జలాలను తరలించి రైతులను ఆదుకోవాలని కోరారు.

రైతులు సుభిక్షంగా ఉండాలి : జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

ఈ సంవత్సరం వానాకాలం పంట కాలంలో వర్షాలు సమద్ధిగా కురిసి చెరువులు కుంటలు నిండి రైతులు సుభిక్షంగా ఉండాలని జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో రూ.14లక్షలతో నిర్మించే పెద్ద చెరువు మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే సీతక్కతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ మిషన్ కాకతీయ లో భాగంగా మండల వ్యాప్తంగా పలు చెరువులను కుంటలను కుంట కట్టలను చెరువు తూములను మరమ్మతు చేశామన్నారు. పెద్ద చెరువులే కాకుండా చిన్న చిన్న చెరువులు కుంటలకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇచ్చి అభివద్ధి పరిచిందని అన్నారు. అనంతరం నీటిపారుదలశాఖ డిఈ సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్కను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ సర్పంచ్ భూక్య సుక్య లక్ష్మీపురం సర్పంచ్ లావుడియ స్వాతి వాఘా నాయక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, ఎంపీటీసీలు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు , సింగిల్ విండో డైరెక్టర్లు, నీటిపారుదల శాఖ ఏఈలు ఉపేందర్ రెడ్డి, క్రాంతి, హర్షద్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు జగన్, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్లు శిల్ప సంపద అద్భుతం

కరీంనగర్ జిల్లా అడ్మిన్ ఎస్పి చంద్రమోహన్

నవతెలంగాణ-గణపురం

కాకతీయులు నిర్మించిన గణపేశ్వరాలయం కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతమని కరీంనగర్ జిల్లా అడ్మిన్ ఎస్పి చంద్రమోహన్ అన్నారు. గురువారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తన స్నేహితులతో కలిసి ఆయన కోట గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

దొంగతనం నెపంతో...

గిరిజనుడి హత్య..!



నవతెలంగాణ -నర్సంపేట

దొంగతనం నెపం మోపి ఓ గిరిజనుడిని హత్య చేశారని ప్రచారం సాగుతోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం... ఈ నెల 27న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామ శివారు అమ్మనాయక్ తండాకు చెందిన గుగులోతు ఉజ్జేన్ తండ్రి మేగ్యా మహేశ్వరం గ్రామానికి చెందిన పులుగుల సంజీవ రెడ్డి వద్ద పాలేరుగా పని చేస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన బోళ్ల సతీష్‌కు చెందిన ల్యాప్ టాప్ అపహరించారని నెపం మోపి ఉజ్జేన్‌ను చితకబాదారు. ఉజ్జేన్ తలపై తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని ఇదే గ్రామానికి చెందిన సతీష్‌తో పాటు పీఏస్సీఎస్ సీఈవో జక్కుల మధు తదితరులు కలిసి నర్సంపేట పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. దొంగతనం నెపం మోపి ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించారు. పోలీసులు ఎలాంటి ఫిర్యాదులు స్వీకరించకుండానే తిరిగి ఇంటికి పంపించారు. ఇదే అదునుగా భావించి ఉజ్జన్‌ను తీసుకెళ్ళి మహేశ్వరం గ్రామంలోని స్మశాన వాటిక వద్ద చితకబాదారు. తీవ్ర గాయాల పాలైన ఉజ్జేన్ అపస్మార్క స్థితిలోకి వెళ్లి మృతి చెందాడు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు నిందితులు ఆత్మహత్యగా చిత్రీకరించ డానికి పన్నాగం పన్నారు. స్మశాన వాటికలో ఉరివేసి ఉజ్జేన్‌ను ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించారు. కాగా తన భర్తను హత్య చేశారని మృతురాలు భార్య పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ సంఘటనపై పోలీసులు చట్టానికి అనుగుణంగా ఫిర్యాదు స్వీకరించి తదనుగుణంగా చర్యలు తీసుకొన్నట్లైతే ఈ హత్యకు దారితీసే పరిస్థితి ఉండేదికాదని ఉజ్జేన్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఉదంతంపై అనేక అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఈ సంఘటనపై విచారణ జరిపి చట్ట ప్రకారం నిందితులపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

ఇక పొలిటికల్ హీట్...!

జులై 8న వరంగల్‌కు ప్రధాని మోడీ రాక

బీఆర్ఎస్, బీజేపీలో హడావుడి..

నవతెలంగాణ - వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జులై 8వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వరంగల్ పర్యటన ఖరారవడంతో బీఆర్ఎస్, బీజేపీలో హడావుడి ప్రారంభమైంది. బీజేపీ శ్రేణులు ప్రధానికి ఘనంగా స్వాగత ఏర్పాట్లతోపాటు భారీ బహిరంగసభను ఏర్పాటు చేయాలని సమాయత్తమవుతుండగా బీఆర్ఎస్ కార్యక్రమాలతోపాటు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇప్పటికే రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ వేగవంతం చేశారు. ఇదే క్రమంలో ఆయా జిల్లాల్లో, నియోజకవర్గాల్లో భారీ బహిరంగ సభలను నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన విషయం విధితమే. ప్రధాని పర్యటన ఉంటుందని భావించే రెండు, మూడు నెలలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేంద్ర మంత్రులు విరివిగా పర్యటిస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచడం ప్రారంభించారు. తాజాగా ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు కావడంతో రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెరిగింది. జులై 8న హన్మకొండ జిల్లాలోని కాజీపేట వ్యాగన్ ఓవరాయిలింగ్ షెడ్‌కు శంకుస్థాపనతో పాటు, వరంగల్ జిల్లాలోని గీసుగొండ, సంగెం మండలాల్లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ (కెఎంటిపి) పిఎం మిత్ర పథకంలో ఎంపికకావడంతో ఈ పథకాన్ని ప్రధాని ప్రారంభించనున్నారు.

మోదీ పర్యటనలో భాగంగా బిజెపి నేతలు భారీ స్వాగత ఏర్పాట్లు చేయడానికి సమాయత్తమ వుతున్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనేది తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ. విభజన చట్టంలో ఈ మేరకు హామినిచ్చినా కేంద్ర ప్రభుత్వం విభజన చట్టాన్ని అమలు చేయకపోవడం పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర అసంతృప్తి వుంది. కాజీపేటకు గతంలో ఇచ్చిన హామిలన్నీ ఏవీ అమలు కాకపోవడం గమనార్హం. కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌కు తరలించగా, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రకటించి ఇతర రాష్ట్రాలకు తరలించారు. చివరకు పిఓహెచ్ షెడ్‌ను మంజూరు చేశారు. దీని నిర్మాణానికి భూ సేకరణలో ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం దుష్ప్రచారం చేసుకొని తీవ్ర జాప్యం చేశాయి. కాజీపేట రైల్వే జంక్షన్‌ను రైల్వే జోన్‌గా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను సైతం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీని ఇవ్వని ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో రూ.22 వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం విమర్శలకు తావి చ్చింది. ఈ క్రమంలో ప్రధాని వరంగల్ పర్యటన ఆసక్తి కరం గా మారింది. కొద్ది నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానుం దన్న ప్రచారంతో ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం పోటాపోటీగా రాజకీయ కార్యక్రమాలతోపాటు అధికార కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం మేమే అని ప్రకటించిన బిజెపి కర్నాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలతో డీలా పడింది. బిజెపి రాష్ట్ర నాయకత్వంలో విభేధాలు ఆ పార్టీ గ్రాఫ్‌ను తగ్గిం చాయి. ఇప్పటి వరకు స్తబ్దుగా వున్న కాంగ్రెస్ గ్రాఫ్ అమాం తం పెరుగుతుండడంతో వలసలు కాంగ్రెస్ పార్టీకి పెరు గుతున్నాయి. దీంతో బిజెపి ఖంగుతింది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌పై బిజెపి విమర్శలు తగ్గించడంతో సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ సందేహాలను పటాపంచలు చేస్తూ ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ కుటుంబంపై నేరుగా ఆరోప ణలు చేయడం గమనార్హం. ఒకానొక దశలో బిజెపి, బిఆర్ ఎస్ అంతర్గతంగా ఒకటయ్యాయన్న చర్చ ప్రజల్లో జరుగు తుంది. ఈ క్రమంలో ప్రధాని మోదీ వరంగల్‌కు వస్తుండడంతో ఇక్కడ బహిరంగసభను విజయవంతం చేయాలని బిజెపి శ్రేణులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

పీఎం 'మిత్ర'తో రూ.500 కోట్లు

వరంగల్ జిల్లాలో గీసుగొండ మండలంలో శాయంపేట, సంగెం మండలం చింతలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ (కెఎంటిపి) ను కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్స్ రీజియన్ అండ్ అప్పారెల్ (పిఎం మిత్ర) పథకం కింద ఎంపిక చేసింది. దీంతో పార్క్ అభివృద్ధిపై ఆశలు చిగురించాయి. ఈ పథకం కింద ఇక్కడ మౌళిక వసతుల కల్పనకు సుమారు రూ.500 కోట్లు రానున్నాయి. ఈ పార్క్‌ను ప్రారంభించడానికి జూలై 8న ప్రధాని మోదీ రాను న్నారు. ఈ పార్క్‌కు 2017లో సిఎం కేసీఆర్ శంకుస్థాపన చేసిన నాటి నుండి ఈ పార్క్ అభివృద్ధిపై స్థానికులు పెద్ద ఎత్తున ఆశలు పెంచుకున్నారు. తొలిదశలో 1,200 ఎకరాల భూమిని సేకరించింది. నాటి నుండి రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్ర ప్రభుత్వానికి మౌళిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూనే వుంది. 4ఏండ్ల అనంతరం కేంద్ర ప్రభుత్వం పిఎం మిత్ర పథకం కింద ఈ పార్క్‌ను ఎంపిక చేయడం పట్ల స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతుంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించేలా పిఎంమిత్ర పథకాన్ని రూపొందించారు. ఈ పథకం కింద కెఎంటిపికు మరో రూ.300 కోట్లు కాంపిటేటివ్ ఇన్‌సెంటివ్ సపోర్ట్ (సిఐఎస్) కింద ఇవ్వనున్నారు. ప్రధాని మోదీ పర్యటన ఆసక్తికరంగా మారింది. ఆయన పర్యటనలోపు ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయాలు వేగంగా మారే అవకాశముందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నేడు మానుకోటకు మంత్రి కేటీఆర్ రాక

కూరగాయల మార్కెట్ ప్రారంభోత్సవం, పోడు పట్టాల పంపిణీ

ఎన్టీఆర్ గార్డెన్‌లో భారీ బహిరంగ సభ

పోడు పట్టాల పంపిణీతో గిరిజన జీవితాల్లో వెలుగులు

మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నేడు(శుక్రవారం) రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటించను న్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎస్‌డిఎఫ్ నిధులు రూ.50 కోట్లతో చేపట్టనున్న పనులకు తాసిల్దార్ కార్యాలయం వద్ద పైలాన్‌ను, రూ.5కోట్లతో నిర్మించిన వెజ్ అండ్ నాన్‌వెజ్ మోడల్ మార్కెట్ ప్రారంభోత్సవ పనులను కలెక్టర్ శశాంక, జెడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, ఎస్పీ శరత్ చంద్రపవర్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డితో కలిసి వైకుంఠధామం ప్రారంభోత్సవ ఏర్పాట్లను గురువారం రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. రామచంద్రపురం కాలనీలో నిర్మించిన 200 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ ఏర్పాట్ల పనులను, ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేయబోతున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మంత్రి విలేకర్లతో మాట్లాడారు. పోడు పట్టాల పంపిణీతో గిరిజన జీవితాల్లో వెలుగులు నింపనున్నామని అన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు 2006 నుండి 2009 వరకు 8560 మంది రైతులకు కేవలం 23వేల ఎకరాలు మాత్రమే అందించారన్నారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారధ్యంలో లక్ష50వేలమంది రైతులకు 4లక్షల6వేల ఎకరాలు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గతంలో చేపట్టిన పంపిణీకి నాలుగింతలు సమానమని స్పష్టం చేశారు. నేడు ఆసిఫాబాద్‌లో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధ్యక్షతన సీఎం కేసీఆర్ పోడు భూములకు అటవీ హక్కు పత్రాలను పంపిణీ చేయనున్నారని, భద్రాద్రి కొత్తగూడెంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అధ్యక్షతన రాష్ట్ర ఆర్థికశాఖ వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పోడు భూములకు అటవీ హక్కు పత్రాలను అందజేయను న్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మహబూబా బాద్‌లో తమ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల పుర పాలక శాఖ మంత్రి కలవకుంట్ల తారకరామారావు గిరిజనులకు పోడు భూముల హక్కు పత్రాలను అందించ నున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పెట్టు బడి సహాయంగా రైతుబంధును కూడా అంద జేస్తు న్నట్లు తెలిపారు. రూ.350 కోట్లతో త్రీఫేస్ విద్యుత్ సౌకర్యాన్ని చేపట్టామన్నారు. మారుమూల ప్రాంతాలకు సోలార్ ద్వారా విద్యుత్ అందజేస్తామ న్నారు. ఒక్క సింగిల్ ఆవాసం కూడా విద్యుత్ కనెక్షన్ లేని గ్రామం ఉండకూడదనేదే తమ లక్ష్యం అన్నారు. రూ.100 కోట్లతో గిరి వికాసం పథకం కింద సాగుకు యోగ్యంగా లేని ప్రాంతాలను గుర్తించి సాగునీరు విద్యుత్తు బోర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. 2017లో చెల్లప్ప కమిషన్ గిరిజనులకు ఉద్యోగాలలో 10శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చెప్పడంతో సెప్టెంబరులో ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యాన్ని 6శాతం నుండి 10శాతం వరకు పెంచుకోగలిగామన్నారు. 500మంది జనాభా ఉన్న గిరిజన తండాలను గూడాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించగా 3వేల46 ఆవాసాలు గిరిజన పంచాయితీలుగా ఏర్పడ్డాయని అన్నారు. వాటి అభివద్ధికి రూ.600కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు. ఒక్కొక్క గ్రామపంచాయతీ భవనాన్ని రూ.20 లక్షలతో నిర్మించ తలపెట్టామని చెప్పారు. 90 గిరిజన గురుకులాలు ఉండగా మరో 95 గిరిజన గురుకులాలను మంజూరు చేశామన్నారు. విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. 2000కు పైగా ఉన్న సీఆర్పీలకు పే స్కేల్స్ తో జీతాలు ఇచ్చినట్టు తెలిపారు. రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల టీచింగ్ కళాశాల నర్సింగ్ కళాశాల చేపట్టామని చెప్పారు. 138మంది వైద్యులను కేటాయించి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. మంత్రి కేటీఆర్ నేడు ఉదయం 10:30గంటలకు బై రోడ్డు ద్వారా రానున్నారని ముందుగా తాసిల్దార్ కార్యాలయం వద్ద పైలాన్‌ను ఆవిష్కరించనున్నారని తెలిపారు. అదే స్థానంలో వైకుంఠధామం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. రూ.5కోట్లతో నిర్మించబోయే వివేకానంద రోడ్డు పనులకు శంకుస్థాపన, వెజ్ నాన్ వెజ్ మోడల్ మార్కెట్‌కు ప్రారంభోత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. రామచంద్రపురం కాలనీలో నిర్మించిన డబుల్ ఇండ్లను లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో 15వేలమందితో బహిరంగ సభ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న పాత్రికేయులకు ఇళ్ల పట్టాల స్థల పరిశీలన కార్యక్రమం చేపడతామని తెలిపారు. మంత్రి వెంట కౌన్సిలర్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు ఉన్నారు.



వామపక్ష కార్మిక ఐక్యతకు విఘాతం కలిగిస్తున్న

మాజీ ఎమ్మెల్యే పద్ధతి మార్చుకోవాలి

సీఐటీయూ జనగామ పట్టణ కన్వీనర్ సుంచు విజేందర్

నవతెలంగాణ-జనగామ

వామపక్ష కార్మిక వర్గ ఐక్యతకు విఘాతం కలిగిస్తు గొడవలు సృష్టిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజిరెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని సీఐటీయూ జనగామ పట్టణ కన్వీనర్ సుంచు విజేందర్ మండిపడ్డారు. గురువారం పట్టణంలోని సీఐటీయూ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజేందర్ మాట్లాడుతూ 40 సంవ త్సరాలుగా షాప్ అండ్ గ్రెన్ మార్కెట్ హమాలి యూనియన్ సీఐటీయూ అనుబంధంతో ఉందని అన్నారు. దీనికి వ్యవస్థాపక అధ్యక్షులుగా ఆకుల పెంటయ్య స్థాపించిన ఈ యూనియన్‌లో రాజిరెడ్డి చేరి స్వార్థ ప్రయో జనాల కోసం హమాలి కార్మికులకు మాయమాటలు చెప్పి తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. సీపీఐ(ఎం) నుండి వెళ్లిపోయి అనేక రాజకీయ పార్టీలు మారినంత మాత్రాన జెండా గద్దెలు ఎలా మారు తాయని ప్రశ్నించారు. అమరుడు ఆకుల పెంటయ్య స్మారక స్థూపం వద్ద నూతనంగా నిర్మించిన సిఐటియు జెండా గద్దెపై ఉన్న సిఐటియు జెండాను తొలగించడం సిగ్గుచేటు అన్నారు. ఈ విషయంపై పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని అన్నారు. పోలీసులువిచారణ జరిపి రాజారెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఐ(ఎం) కార్యకర్తలు త్యాగాలు చేసి కష్టపడి రాజారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే పార్టీకి ద్రోహం చేసి ఇతర రాజకీ య పార్టీలలోకి వెళ్లాడన్నారు. సీపీఐ(ఎం) పెట్టిన భిక్ష వల్ల మాజీ ఎమ్మెల్యేగా పెన్షన్ తీసుకుంటున్నాడని విమర్శించారు. రాజారెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఎమ్మెల్యే పెన్షన్ తిరిగి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయానికి పంపిం చాలన్నారు. రాజారెడ్డి ఎర్రజెండా పేరు చెప్పుకుంటూ రియల్ ఎస్టేట్ భూదందాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా రాజిరెడ్డి సీఐటీయూ, సీపీఐ(ఎం)కు క్షమాపణ చెప్పి నీతిమాలిన రాజకీయాలు మానుకొవాలని హితువు పలికారు. లేదంటే ప్రజాక్షేత్రంలో చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ టౌన్ కమిటీ సభ్యులు కచగళ్ల వెంకటేష్, చిదిరాల ఉపేందర్, గంగారబోయిన మల్లేష్ రాజ్, సీఐటీయూ నాయకులు తాంద్ర ఆనందం, గాడి శివ తదితరులు పాల్గొన్నారు.

పాతపపోడు వదలం... కొత్త పోడు కొట్టం

నార్లాపూర్ రైతులు



నవతెలంగాణ-తాడ్వాయి/గోవిందరావుపేట

పాత పోడు సాగును వదులుకోబోమని, కొత్తగా పోడు సాగు చేయబోమని, ఇది సమిష్టి నిర్ణయమని నార్లాపూర్ రైతులు తెలిపారు. గురువారం పోడు వ్యవసాయంపై అటవీ అధికారుల ఇబ్బందులను నిరసిస్తూ నార్లాపూర్-బయక్క పేట రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. 25 సంవత్సరాల నుండి పోడు వ్యవసాయం చేసుకుంటున్నామన్నారు. నాలుగు సంవత్సరాలుగా అటవీ అధికారులు సీజన్ ప్రారంభంలో ఇబ్బందులకు గురిచేయడం పరిపాటిగా మారిందన్నారు. రైతుల మొబైల్ ఫోన్లు లాక్కోవడం, ట్రాక్టర్లను నిలిపివేయడం, ఒంటరిగా ఉన్న రైతులను వేధించడం, మహిళల రైతులతో అసభ్యకరంగా మాట్లాడడం, తోసి వేయడం వంటి సంఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో మక్సూద్, సుజాత, వంశీకష్ణ, గౌతమ్ రెడ్డి హయాంలో కూడా తాము ఎలాంటి ఇబ్బందులు పడలేదని అన్నారు. ప్రస్తుతం అనేక ఇబ్బందులకు గురిచేస్తూ సాగు చేసుకోకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం వర్షం పడి అదును ఉన్న సమయంలో వ్యవసాయం చేసుకోకపోతే మరో 10 రోజుల తర్వాత ఎందుకు పనికిరాకుండా పోతుందన్నారు. దుక్కి దున్న కుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 7 సంవత్సరాలుగా కొత్త పోడు కొట్టడం కానీ సాగు చేయడం గాని జరగడంలేదని తెలిపారు. గతంలో తాతలు తండ్రులు సాగుచేసిన భూమిని సాగు చేసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వందల వేల ఎకరాలను బడా బడా వ్యాపారులకు సంస్థలకు కారు చౌకగా బేరం పెడుతున్న వారిని అడగలేక ఎకరం రెండెకరాలు పోడు వ్యవసాయం చేసుకునే రైతులపై కేసులు పెడతామనడం సమంజసం కాదని అన్నారు. పాత పోడును సాగుచేసుకోని వ్వకుండా అడ్డుకుంటే జిల్లా అటవీ క్షేత్ర కార్యాలయం ముందు ధర్నా రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ధరావత్ వినోద్, నునావత్ శ్రీను, డి నరేందర్, జాటోత్ సొంని, కుక్కల మల్లయ్య చీమల కుమార్ మిర్యాల తిరుపతి వెంకన్న దాసరి ఎల్లయ్య నువ్వ నావత్ కోటి గురజాల శ్రీకాంత్ గంట వీరయ్య కొమ్మివేని సదయ్య ముప్పిడి సాయికుమార్ కొమ్మివేని రమేష్ నునావత్ శంకర్, దాసరి ఎల్లయ్య చిన్నాల స్వరూప తో పాటు మరో 100 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

సేవలు సరిగా లేక...

గర్భిణిని ట్రాక్టర్‌లో ఆస్పతికి తరలింపు

నవతెలంగాణ -తాడ్వాయి

నిండు గర్భిణికి ప్రసవ నొప్పులు వచ్చినప్పుడు వెంటనే ఆస్పత్రికి తరలించడం తప్పనిసరి. లేదంటే తల్లి ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుంది. కాగా ములుగు జిల్లాలో మారుమూల గ్రామాల్లో నివసించే చాలామంది గర్భిణులు రహదారుల సౌకర్యం, అంబులెన్స్ సేవలు అందుబాటులో లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని బంధాల ఏజెన్సీ జీపీ పరిధి బొల్లెపల్లి ఆదివాసి గ్రామంలో ఆది వాసి గర్భిణి మల్లెల ఈశ్వరి ఆస్పత్రికి పోవడానికి రోడ్డు రవాణా సరిగా లేక అంబులెన్స్ సేవలు లభించక ఇబ్బందులు పడింది. సుమారు 30 కిలోమీటర్లు పస్రా వరకు ట్రాక్టర్ ద్వారా వెళ్ళింది. ఆమె పురిటి నొప్పులతో ఆమె బాధ వర్ణనాతీతం. అభివృద్ధి గురించి చెబుతున్న నాయకులు బంధాల ఏజెన్సీలో అంబులెన్స్ సౌకర్యం లేక చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. బంధాల గ్రామపంచాయతీ పరిధిలోని బొల్లెపల్లి, బంధాల, నర్సాపూర్ (పిఎల్), అల్లి గూడెం, పోచాపూర్ అన్ని గ్రామాల రోడ్ల పరిస్థితి దారుణం. ప్రభుత్వం నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించి రోడ్ల నిర్మాణానికిగాను కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం, ఫారెస్ట్ అధికారుల పెత్తనం వల్ల ఆదివాసి ఏజెన్సీ గ్రామాల ప్రజలు అభివృద్ధికి నోచుకోక చావు బతుకుల్లో మగ్గుతున్నారని ఆదివాసి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ఇలాంటి సంఘటనలు బంధాల ఏజెన్సీ గ్రామాల్లో కోకోళ్ళలు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం బంధాల గ్రామ పంచాయతీ ఆదివాసీలకు రోడ్డు, రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలని ఆదివాసి ప్రజలు కోరుతున్నారు.



ఉదారత చాటుకున్న సర్పంచ్...

కాగా బొల్లెపల్లె గ్రామం బందాల సర్పంచ్ ఊకె మోహన్‌రావు విధిలేని పరిస్థితిలో బుధవారం సాయంత్రం ఆమెను ట్రాక్టర్‌లో ఆస్పత్రికి తరలించి మానవీయత చాటుకున్నారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పోడుపట్టాలు


జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని అర్హులైన ప్రతి పోడు రైతుకు పట్టాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. గురువారం ఆమె కన్నాయిగూడెం మండలంలో పర్యటించారు. పార్టీ శ్రేనులను, ప్రజలను కలుస్తూ మండలంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ మండలాల సమగ్ర అభివద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రేపు జరిగే పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పట్టాలు అందని రైతులు ఎవరు దిగులు చెందొద్దని అన్నారు. విడతల వారీగా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు అందరికీ పట్టాల పంపిణీ చేస్తుందని భరోసా ఇచ్చారు. ఏవైనా అవకతవకలు ఉంటే తన దష్టికి తీసుకురావాలని అన్నారు. ఆమె వెంట జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా. బుచ్చయ్య ,మండల అధ్యక్షులు సబ్బుల సమ్మయ్య చిన్ని కష్ణ, పూజారి సత్యనారాయణ, నామ తిరుపతి ,దేవర సుధాకర్ ,మాడూరి వెంకటయ్య, వాసంపల్లి రాంబాబు నరేడ్ల అశోక్, ఎంపీటీసీ ఆలెం రాంబాబు, గోస్కుల రాంబాబు, సీనియర్ నాయకులు మధరి రామయ్య ,ఎటునాగారం సర్పంచ్ ఆలెం రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

'వ్యాస పున్నమి' పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన రచయిత డాక్టర్ నోముల రాజు రచించిన వ్యాస పున్నమి పుస్తకాన్ని హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం విసి అండ్ రిజిస్టర్ ఛాంబర్‌లో తంగేడ కిషన్‌రావు ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ సమాజ హితాన్ని తోడ్పడేదే సాహిత్యమని, ఈ వ్యాస పున్నమి అనే పుస్తకంలోని పలు వ్యాసాలు చాలా విలువైన పరిశోధనాత్మక వ్యాసాలు రచించారని తెలిపారు. రిజిస్ట్రార్ బట్టు రమేష్ మాట్లాడుతూ ఇలాంటి పుస్తకాలు మరెన్నో రాయాలని డాక్టర్ నోముల రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆచార్యులు రచయిత రాజును ప్రశంసిస్తూ, ఇలాంటి పుస్తకాలు మరెన్నో తీసుకురావాలని కోరారు.

నవతెలంగాణ

భూపాలపల్లి, ములుగు, జనగామ

శుక్రవారం 30 జూన్ 2023

హేమాచలునికి హుండీ బహూకరణ



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని శ్రీహేమాచల లక్ష్మీనర్సింహాస్వామి ఆలయానికి నల్లగొండ జిల్లా చైతన్యపురికి చెందిన ఎన్ సైమన్ వేదవతి దంపతులు సుమారు రూ50వేల విలువ చేసే ఇత్తడి హూండీని గురువారం బహూకరించినట్లు ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ తెలిపారు. ఉదయం ఆలయానికి చేరుకున్న సైమన్, వేదవతి దంపతులకు ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలు సైమన్ వేదవతి దంపతులు సుమారు 20 కేజీల హూండీని దేవాదాయ ధర్మదాయశాఖ అధికారులకు అందజేశారు. ఆలయ అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, రాజశేఖరశర్మ, ఈశ్వరచంద్ రామానుజ దాసు, పవన్ కుమారాచార్యులు, సిబ్బంది సీతారాములు, సుధీర్ పాల్గొన్నారు.



'సాయి చందు'కు ఘన నివాళులు

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ ఉద్యమ నాయకుడు, తెలంగాణ గిడ్డంగుల చైర్మన్ సాయి చందు అకాల మరణంపట్ల తెలంగాణ సాంస్కృతిక సారధి జనగామ జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కవులు, కళాకారులు జనగామ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ సాయిచంద్ మరణం కళారంగానికి తీరని లోటని అన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సాయిచంద్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ సాయిచంద్ అంత్యక్రియలు ప్రభుత్వలాంచనలతో చేయాలని, అమర వీరుల స్తూపం వద్ద సాయిచంద్ ఫొటో పెట్టాలని అన్నారు. కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం కవులకు కళాకారులకు ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జనగామ జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ,జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి, పిట్టల కుమార్, విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు నారోజు రామేశ్వరచారి, పిట్టల కుమార్, కళాకారులు బెజ్జారి చందు, తదితరులు పాల్గొన్నారు.



ఉషా దయాకర్‌రావు ఆధ్వర్యంలో...

పాలకుర్తి :కవి, గాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర ఇడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు మృతి పట్ల గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సాయి చందు చిత్రపటానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సాయి చందు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని ఆమె అన్నారు. ఆయన స్వరం తెలంగాణ ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిందని, తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మానంలో ఉద్యమ స్ఫూర్తితో పని చేశారన్నారు. మంచి భవిష్యత్తు ఉన్న సాయి చందు మరణ వార్త తెలంగాణకు తీరనిలోటని, ఒక గొప్ప కళాకారుని కోల్పోయిందని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, పాలకుర్తి , వల్మిడి గ్రామాల సర్పంచ్ వీరమనేని యకాంతారావు, కత్తి సైదులు,సొసైటీ చైర్మన్ బొబ్బాల.అశోక్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, ముద్ర బోయిన ఉమా, పార్టీ ముఖ్య కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు పాల్గన్నారు.



దేవరప్పుల: తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ కవి, గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు అకాల మరణంతో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జనగామ సూర్యాపేట ప్రధాన కూడలిలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు జోగు సోమనర్సయ్య, హనుమంతు,కారుపోతుల బిక్షపతి, యాదగిరి,దేవరాజు, వీరస్వామి, గిరియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : తెలంగాణ ఉద్యమ గాయకుడు తూటా లాంటి పాటలతో తెలంగాణ ప్రజల్ల హృదయాల్లో చెరగని ముద్రవేసి తెలంగాణ ఏర్పాటులో తన గానంతో ఉద్యమం వైపు ప్రజల్ని కదిలించిన సాయి చందు మరణం కళాకారులకు తెలంగాణ ప్రజలకు తీరని లోటు అని తెలంగాణ చిట్యాల మండల కళాకారుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు చింతల రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సాయి చందు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సమాజం మంచి కవి గాయకుడు నీ కోల్పోయిందని తెలిపారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు గేయ రచయిత దాసారపు నరేష్, గేయ రచయిత మ్యాదరి సునీల్, గాయకుడు పుల్ల ప్రతాప్ మిట్టపల్లి మిత్ర మండలి అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్,మాసు రమేష్,దూడపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దంపేట గ్రామంలో కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని పెద్దంపేట గ్రామంలో గురువారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. గ్రామంలో సోదాలు నిర్వహించి ప్రతీ ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామ కూడాలిలో గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై భవానీ సేనా మాట్లాడుతూ..గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎవరైనా మావోయిస్టులకు సహకరించినా, ఆశ్రయం కల్పించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలోని యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గ్రామంలో మత్తుపదార్థాలు గుడుంబా, గంజాయి వంటి నిషేధిత వస్తువులు విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్ : గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను నిర్వహించుకుంటారని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ పరిధి పలువురి ముస్లిం సోదరుల ఇళ్ళల్లోకి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. త్యాగ నిరతికి నిదర్శంగా నిలిచే బక్రీదును ధనిక పేద అనే తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లింలందరూ నిర్వహించుకుంటారని తెలిపారు. పేద ప్రజలపై కరుణ, దాతత్వానికి నిదర్శనంగా బక్రీద్ నిలుస్తుందన్నారు. టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కోశాధికారి వెంకీ యాదవ్, సీనియర్ నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, ఎన్ఎస్ యూఐ పట్టణ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రూరల్ యూత్ ప్రెసిడెంట్ తోట రంజిత్, ఉడుత మహేందర్, నగునూరి రజినీకాంత్, ఉప్పుగల్ల కిషోర్ రెడ్డి, రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

చిట్యాల : మండల కేంద్రంలో మజీద్ ఏ కౌసర్ ఆవరణలోని ఈద్గా మైదానంలో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ బక్రీద్ అంటేనే ప్రేమకు త్యాగానికి గుర్తుగా భావిస్తారని అన్నారు. అందుకే సమాజంలోని కలిసి మెలిసి జీవించాలని అన్నారు. హిందూ సోదరులందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మజీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అజ్మత్ హైదర్ పాషా, ఉపాధ్యక్షులు షఫీ, ట్రెజరర్ షేక్ హుస్సేన్, జాయింట్ సెక్రెటరీ అక్బర్, కమిటీ సభ్యులు ఆటో అంకుష్, జలీల్, యూసుఫ్, ఆరిఫ్, నవాబుపేట ఏఆర్‌పల్లి సి



ఆర్‌పల్లి తిరుమలాపూర్ గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మహదేవపూర్ : బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహాదేవపూర్ లోని జామా మస్జిద్ లో బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్ కాన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు, గుడాల అరుణ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : మండల కేంద్రంలోనీ స్థానిక ఈద్గా మైదానంలో గురువారం బక్రీద్ (ఈద్ – ఉల్ – ఆదా) పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు జానీ తండ్రి యాకుబ్ పాషా ఆహ్వానం మేరకు వారి ఇంటికి ఆహ్వానితులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర, పార్టీ శ్రేణులతో హాజరై తేనేటి విందులో పాల్గొన్నారు. ముస్లీం ఆచరణ పద్ధతులు అనుసరిస్తూ, దువా చేశారు. ఈద్గా మైదానంలో మండల కేంద్రంలోని ముస్లింలు బక్రీద్ పండుగలో భారీ సంఖ్యలో పాల్గొనగా తాను శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లింలు ఒకరిని ఒకరు ఆలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, యూత్ నాయకులు కోరుకొప్పుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.









భూపాలపల్లిలో ఘనంగా బీరప్ప బోనాలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తొలి ఏకాదశి పండుగ ను పురస్కరించుకొని గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో కురుమల శ్రీ భీరప్ప గుడి వద్దకు డోలు చప్పులతో ఊరేగింపుగా వచ్చి ఘనంగా భీరప్ప స్వామికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద పిక్కల్ల సారయ్య కురుమ, గుడి పూజారి కోరే సుధాకర్ కురుమ, కురుమ సంఘం సీనియర్ నాయకులు చెవల్ల మల్లయ్య కురుమ, అల్లి చేరాలు కురుమ, కోరే కుమార్ కురుమ, బండి మల్లయ్య కురుమ, సప్ప కష్ణమూర్తి కురుమ, కోరే రాంబాబు కురుమ , యూత్ నాయకులు అమత అశోక్ కురుమ, కేంచు లక్ష్మన్ కురుమ, నాయకులు అమ్మ రాజయ్య కురుమ, మంగ రాజయ్య, గోవిందుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా గడ్డం చిరంజీవి

నవతెలంగాణ-మంగపేట



జిల్లా చిందు హక్కుల పోరాట సమితి నూతన అధ్యక్షుడుగా మండలంలోని మల్లూరుకు చెందిన గడ్డం చిరంజీవిని నియమించినట్లు సంఘం జాతీయ అధ్యక్షుడు గజవెల్లి గణపతి, రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని రిటైర్డు ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ జాబితాలోని చిందు 58 ఎస్సీ ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఏ సంక్షేమ పథకాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు జిల్లాలో దళితబంధు పథకంలో చిందు కులం ఊసే లేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సీతక్క తమ కులాన్ని గుర్తించి దళితబందులో ప్రాధాన్యత కల్పించి చిందులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో చిందు కుల హక్కుల పోరాట సమితి భవనానికి 5 వందల గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి చిందు కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, మూడు ఎకరాల వ్యవసాయ భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిందు యక్షగాన కళాకారులకు ప్రభుత్వం పెన్షన్‌ను మంజూరీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా గడ్డం చిరంజీవి, ఉపాధ్యక్షులుగా గడ్డం పరశురాం, గడ్డం శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గడ్డం సింహాద్రి, కార్యదర్శిగా గడ్డం ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా గడ్డం నగేష్, విశ్వనాథం, జిల్లా కమిటీ సభ్యులుగా గడ్డం మురళి, సమ్మయ్య, శ్రీహరి, జీవరత్నం, , గడ్డం రాంబాబు, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులుగా గడ్డం రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా గడ్డం నరహరి, ప్రధాన కార్యదర్శిగా గడ్డం రాజసుందరంలను ఏకగ్రీవంగా నియమించినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో నెమళ్ల నర్సయ్య, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గడ్డం గణేష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు సింహాద్రి, సభ్యులు హరినాథ్, నాగరాజు, లక్ష్మణ్ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనీయర్ నాయకులు, కాళేశ్వర ఆలయ దేవస్థాన మాజీ ధర్మకర్త, మాజీ సర్పంచ్ భర్త మెంగాని అశోక్ కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరారు. ఆయనకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఏఐసీసీ సెక్రెటరీ, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి సరైన గుర్తింపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మహిళా అధ్యక్షురాలు బందుల సత్యమ్మ, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మైనార్టీ నాయకులు ఉన్నారు.

వైద్యులు నిర్లక్ష్య వైఖరి వీడాలి

సీపీయూఎస్ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న వంద పడక ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్య వైఖరి వీడాలని సిపియూఎస్ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్ డిమాండ్ చేశారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఘనపూర్ మండలం నగరంపల్లి గ్రామానికి కళ్యాణపు సురేందర్ భవాని దంపతులలు డెలివరీ కోసమని వెళితే డాక్టర్ల నిర్లక్ష్యంతో పాప మరణించడం జరిగిందన్నారు. 100 పడకల హాస్పిటల్ లో శిశు మరణాల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని విమర్శించారు. నెలకొక్క శిశు మరణం జరగడం చాలా బాధాకరమని దీనికి సంబంధించి అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. డాక్టర్ల నిర్లక్ష్యం పేద ప్రజలందరూ డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి ప్రతి తల్లి తన బిడ్డతో క్షేమంగా ఇంటికి వెళ్లాలని కోరుకుంటుంది కానీ ఇక్కడ హాస్పిటల్ లో అలా జరగడం లేదు ప్రసవ వేదన పురిటి నొప్పులతో చాలా ఇబ్బందులు పడుతూ ఉంటే డాక్టర్లు చాలా నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారన్నారు.

ఈ హాస్పటల్లో సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని వెంటిలేటరు జనరేటర్ సౌకర్యం లేదు స్కానింగ్ మరియు ఇతర పరీక్షలకు బయటకి పంపించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలకు సరైన పోషక పదార్థాలు ఇవ్వటం లేదు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకమైన డాక్టర్లు లేరు తక్ష ణమే సరైన డాక్టర్లను నియమించాలని, పసిపాప మృతికి కారకులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దారకొండ శంకర్, జాడి కట్టన్న, నరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాబోయిది కాంగ్రెస్ పార్టీనే..

రాష్ట్ర నాయకులు డాక్టర్ బోల్లపల్లి కృష్ణ

నవతెలంగాణ-రఘునాథపల్లి



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సైనికులుగా పనిచేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బోల్లపల్లి కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఏఎస్ఆర్ గార్డెన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇద్దరు మాజీ ఉపముఖ్యమంత్రి ఉన్నా కూడా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎమ్మెల్యే, ఎంపీలు అందరూ బీఆర్ఎస్‌కు చెందినవారే ఉన్నా ఫలితం శూన్యమన్నారు. సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు ప్రజల్లో వ్యతిరేకత ఉందని మోడీ కేసీఆర్‌కు గుణపాఠం తప్పదని అన్నారు. ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాలకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నమ్మకం కలిగిందని అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చింది, తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు, ఎమ్మెల్యే ఏలాంటి అభివృద్ధి చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అవినీతిపై గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తామన్నారు. ప్రజా పరిధిలో తెలంగాణను దోచుకుతింటున్నారని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని మోసం చేశారని అన్నారు. చెరువులు గుట్టలను లను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో రాష్ట్రంలో సుస్థిరత పాలన అందించే సత్తా కాంగ్రెస్ పార్టీకి ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు బోల్లపల్లి శ్రీనివాస్, నరసింహారెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రలోని అంబేద్కర్ భవన్ స్థలంను కాపాడాలి

ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాలు

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ భవన్ స్థలంను కొందరు అక్రమనదారులు ఆక్రమించుకుంటున్నారని స్థలం కాపాడాలని మాదిగ రిజర్వే షన్ పోరాట సమితి మహాజన సోషలిస్టు పార్టీ, తెలంగాణ ప్రజాసేన, అంబేద్కర్ భవన్ నిర్మాణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బండారుపల్లి రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన అంబేద్కర్ భవన నిర్మాణ స్థలంలో అక్రమంగా పెన్సింగ్ పోల్ నిర్మాణం చేస్తుండగా అడ్డుకున్నారు. తహాసిల్దార్ సత్యనారాయణ స్వామి తో మాట్లాడగా పోలిస్‌శాఖ నుంచి కొంతమంది సిబ్బందిని పంపించి వెంటనే పాతిన పెన్సింగ్ పోలు తీపించారు. ఈ సందర్భంగా దళిత నాయ కులు మాట్లాడుతూ... అంబేద్కర్ భవన్‌కు సరిపోయే అన్ని నిధులు కేటాయించి భవన నిర్మానం చేపట్టాలని గతంలో జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్యని కలిసి విన్నవించగా ఫెన్సింగ్ వేయిస్తా అని చెప్పి ఐదు నెలలతున్న చర్యలు తీసుకోలే దన్నారు. దీంతో రియల్ ఎస్టేట్ దారులు ఆక్రమణ కు యత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ జిల్లా కమిటీ సభ్యులు జన్ను రవిమాదిగ,చుంచు రవి మాదిగ అంబేద్కర్ భవన్ నిర్మాణ సమితి చైర్మన్ నెమలి,నర్సయ్యమాదిగ తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మక%శీ%టీ రమేష్ వర్మ మాదిగ, మహిళా సమాఖ్య (ఎంఎంఎస్) జిల్లా కన్వీనర్ బట్టు మమతమాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా ఇంచార్జ్ బోడ రాములు మాదిగ, దళిత డిఎస్పి నాయకులు పసుల సాగర్ మాదిగ, జేరిపోతుల కరుణాకర్ మాదిగ, ములుగు మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ కనకం దేవదాసుమాదిగ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్-4 పరీక్షల కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ బచ్చన్నపేట

మండల కేంద్రంలోని గ్రూప్-4 పరీక్షా కేంద్రాలు బిషప్ తుమ్మబాల పాఠశాల, ఆదర్శ పాఠశాల, వాణి పాఠశాలలను సర్వైట్ల సీఐ నాగబాబు పరిశీలించారు. పరీక్షా కేంద్రాల పరిసరాలను సందర్శించి సంబంధిత వివరాలు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిబ్బంది, తదితరులు ఉన్నారు.

గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని పాత తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఇద్దరు యువకులు గంజాయి సేవిస్తుండగా అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. బుధవారం (28-6-2023) సాయంత్రం పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. పాత ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డులో అనుమానస్పదంగా స్కూటీపై ఒక వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకొని విచారించారు. మండల కేంద్రానికి చెందిన పూజారి సాయి, గౌరిశెట్టి సాయి తేజ ఇద్దరు కలిసి గంజాయి సేవిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద 150 గ్రాములు ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద మొబైల్ ఫోన్, స్కూటీ ద్విచక్ర వాహనం స్వాధీన పరుచుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కోసం పరకాల సబ్ జైలుకు పంపించినట్లు ఎస్ఐ తెలిపారు. యువత చెడు వ్యసనాలకు, అలవాటు పడకూడదని ఉన్నత చదువులు, చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు తాగిన రవాణా చేసిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

దుర్గమ్మ ఆలయంలో చోరీ...

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. ఆలయ పూజారి పసుల నిర్మల లింగయ్యలు తెలిపిన వివరాల ప్రకారం దుర్గము ఆలయంలో బుధవారం సాయంత్రం వరకు గుడిని శుభ్రం చేసి తాళం వేసి ఇంటికి వెళ్ళామని తిరిగి గురువారం ఉదయం గుడిని శుభ్రం చేసేందుకు వచ్చేవరకు ఆలయ తలుపులు తెరిచి ఉన్నాయని వారు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పోలీసులు విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.



నేడు జిల్లాస్థాయి మహాసభ

ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి భిక్షపతి

నవతెలంగాణ-చిట్యాల

ఎస్సీ వర్గీకరణ సాధనకు నేడు మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లాలో జిల్లాస్థాయి మహాసభను విజయవంతం చేయాలని భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ అన్నారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలో ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదెలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వర్గీకరణ పేరుతో పాలకులు ప్రజల్ని మోసం చేస్తూ ఓట్లు దండుకుని విస్మరిస్తున్నారని అన్నారు. వారికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేలా బడుగు బలహీన వర్గాలను ఏకం కావాలని అన్నారు. వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు మహాసభల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా స్థాయి సన్నాహక మహాసభ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభకు మండల పరిధి విద్యార్థులు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని కోరారు. నాయకులు మాసు రమేష్, రాకేష్, బుచ్చన్న మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



సాయి చందు మృతి తీరని లోటు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ బట్ట మురళీకృష్ణ

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన ప్రముఖ గాయకుడు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్ ఆకస్మిక మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటు అని జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా కన్వీనర్ బట్ట మురళీకృష్ణ అన్నారు. సాయి చంద్ ఆకస్మిక మరణం చడాన్ని తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన ఆట, పాటతో ప్రజలను ఎంతో చైతన్యం చేశారని అన్నారు. తెలంగాణ సమాజం ఒక గొప్ప గొంతుకను కోల్పోయిందని గుర్తు చేశారు. తెలంగాణ పునర్నిర్మాణంలో సాయి చంద్ విస్మరించలేని పాత్ర పోషించారని, ఆయనను తెలంగాణ సమాజం ఎన్నడూ మర్చిపోరని అన్నారు.

భద్రకాళి ఆలయానికి పోటెత్తిన జనం



నవతెలంగాణ-మట్టెవాడ

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఓరుగల్లు భద్రకాళి దేవస్థానం భక్తులతో కిక్కిరిసి పోయింది. హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే మొట్టమొదటి పండుగ తొలి ఏకాదశి తో పాటు ఓరుగల్లు ఇలవేల్పు శ్రీ భద్రకాళి అమ్మవారి శాకంబరి ఉత్సవాలు జరుగుతుండటంతో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. హృదయపూర్వక క్యూ లైన్ లో దర్శించుకోవడానికి రెండు గంటల సమయం పట్టింది అంటేనే రద్దీని ఊహించుకోవచ్చు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్ లో సాఫీగా వెళ్లెల ఆలయ ఈవో శేషు భారతి చర్యలు తీసుకోన్నారు. ఆలయ ప్రధన అర్చకులు భద్రకాళి శేషు అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అమ్మవారి ఆశీస్సులతోపాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

8న వరంగల్‌కు ప్రధాని నరేంద్ర మోడీ రాక



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోడీ టూర్ ఖరారైంది. జూలై 8న వరంగల్ జిల్లాలో నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. ఈ మేరకు ప్రధాని టూర్‌కు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా కాజీపేట వ్యాగన్ ఓరలింగ్ సెంటర్, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నట్లు ఆ పార్టీ ప్రతినిధులు తెలిపారు.. అనంతరం భారీబహిరంగసభలో పాల్గొననున్నారు. ప్రధాని మోడీ పర్యటన పురస్కరించుకుని రాష్ట్ర బీజేపీ నేతలు భారీ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర బీజేపీలో తాజా పరిణామాల నేపథ్యంలో ప్రధాని తెలంగాణ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. మరోవైపు 8న జరగాల్సిన 11 రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల సమావేశం వాయిదా పడినట్లు సమాచారం.

నిరుపేదల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్ఎఫ్

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగానిలుస్తూ నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ వ రంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన సోములు, బూరుగుమల్ల గ్రామానికి చెందిన ఐలమ్మ, దేవమ్మ లకు మంజూరు అయిన 62 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను గురువారం స్వయంగా ఎమ్మెల్యే రమేష్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. అనంతరం లబ్దిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే అరూరి రమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు తౌటి దేవేందర్,ఇందిర జితేందర్ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ రతన్ రావు, చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, గోపనపల్లి సర్పంచ్ పంజా మహేష్, ఎంపిటిసి సూర రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు నేతల పరామర్శ



నవతెలంగాణ-ధర్మసాగర్

ఇటీవల మతిచెందిన కుటుంబాలను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గురువారం పలు గ్రామాలలో పర్యటించి పలువురిని పరామర్శించారు. మండల కేంద్రంలో కొట్టే రాజు అనారోగ్యానికి గురై ఇటీవల మరణించగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన మానుక అగమల్లయ్య యాదవ్ ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, నాయకులు మాది జెడ్పిటిసి బొడ్డు వాసుదేవ్, బొడ్డు కుమార్, కొట్టే లేస్టర్, బొడ్డు ప్రభుదాస్, కొట్టే ఏసేపు, చట్ల రమేష్, చిలుక విన్ను, బొడ్డు ఇమాన్, దంతూరి శేఖర్, తదితరులు ఉన్నారు.

పర్వతగిరి : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన నీలపద్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని,అలాగే బూర్గుమల్ల గ్రామానికి చెందిన టాకుర్ ఉపాన్ బాయ్, రాంపల్లి చెన్నయ్య ఇటీవల మతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించిన తదుపరి అదే గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యం తో బాధపడుతూ ఉండగా వారి గహానికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు బుధవారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న జంగిలి రవి-రేణుక దంపతులకు కుమారుడు నాగ రాజు, కుమార్తె ఉన్నారు. నాగరాజు స్థానిక వాటర్ ప్లాంట్‌లో డైలీ లేబర్‌గా పని చేస్తూ తన భార్యను , కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇందులో భాగంగానే బుధవారం సాయంత్రం వాటర్ ప్లాంట్‌లో పనికి వెళ్లి లేబర్ కాలనీ నుండి 100 ఫీట్ల రోడ్డు మార్గం ద్వారా ద్విచక్ర వాహనంపై బాలాజీ నగర్ జంక్షన్ వైపు వస్తుండగా ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఇందులో నాగరాజుకు తీవ్ర గాయాలు కాగా స్పందించిన స్థానికులు ఆటో ద్వారా ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏనుమాముల పోలీసులు తెలిపారు. కాగా కుటుంబానికి ఆసరాగా ఉండే ఒక్కగానొక్క కొడుకు అకాలంగా మత్యువాత పడటంతో తల్లిదండ్రులు దుఃఖ సాగరంలో మునిగారు.

గుర్తు తెలియని మహిళ మృతి



నవతెలంగాణ-ఐనవోలు

మండలం పంతిని గ్రామం పక్కన గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు ఎస్సై గుగులోతు వెంకన్న తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా అక్కడ ఒక గుర్తు తెలియని 70 ఏళ్లలోపు మహిళా రెడ్ కలర్ జాకెట్, ఆకుపచ్చరంగు చీర ధరించిన వృద్ధురాలు రోడ్ పక్కన పడిఉంది. మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే ఈ నెంబర్లను సంప్రదించాలని 8712685244, 8712685030 ఎస్సై తెలిపారు.

గీతవృత్తి ప్రమాద బాధితులకు అండగా ప్రభుత్వం

తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపిగౌడ్

నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో గీతాభివద్ధి ప్రమాద బాధితులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్ అన్నారు. గౌడ ఆత్మగౌరవ భవన నిర్మాణ భూమి పూజ శంకుస్థాపన సందర్భంగా గౌరవ ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తాడిచెట్టు పైనుండి పడి శాశ్వత వికలాంగులు అయినవారికి ,మరణించిన గీతా కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను ఎక్సైజ్ అధికారులు, గౌడ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎక్సైజ్ అధికారి కె ,చంద్రశేఖర్, ఎస్ ఐ బాలకష్ణ , గొడిశాల సూరజ్ గౌడ్ , శ్రీపతి ప్రభాకర్ గౌడ్, రమేష్ గౌడ్, తడుక సుధాకర్ గౌడ్, మణికంఠ గౌడ్, శ్రీపతి రాజేందర్ గౌడ్, సందీప్ గౌడ్ తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.



వేతన సవరణ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన మొదటి వేతన సవరణ కమిషన్ గడువు జూన్ 30 ముగుస్తున్నందున వెంటనే రెండవ పీఆర్‌సీను ఏర్పాటు చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హనుమ కొండ, సుబేదారి ఉన్నత పాఠశాలలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావే శం జిల్లా అధ్యక్షులు ఏ గోవిందరావు అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యాకయ్య జిల్లాలోని, రాష్ట్రంలోని విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మొదటి వేతన సవరణ కమిషన్ సిఫార్సుల అమలులో జాప్యం కారణంగా ఉపాధ్యాయ, ఉద్యోగులు లక్షలాది రూపాయలు నష్టపోయారని, అట్టినష్టం పునరావృతం కాకుండా ఈసారి జాప్యం లేకుండా వెంటనే రెండవ వేతన సవరణ కమిషన్ ఏర్పాటు చేసి మధ్యంతర భతి(ఐఆర్) విడుద లకు చర్యలు చేపట్టాలన్నారు.విద్యారంగంలో వందలాది పర్యవేక్షక పోస్టులు,వేలాది ప్రధానోపా ధ్యాయుల, ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని ప్రమోషన్ల ద్వారా, నేరుగా నియామకం చేయకుండా సంవత్సరాల తరబడి తాత్సారం చేయడం కారణంగా ప్రభుత్వ పాఠశా లల్లో చదివే బలహీన వర్గాల పిల్లలకు విద్య అందకుండా పోతున్నదన్నారు. కావున వెంటనే ఉపాధ్యాయుల ప్రమోషన్ లకు షెడ్యూల్ విడుదల చేసి,ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలకు గాను 21 జిల్లాలకు ఇప్పటికీ రెగ్యులర్ డీఈఓ పోస్టులు మంజూరు చేయబడలేదని,అదేవిధంగా 610 మండలాలకుగాను కేవలం14 మంది రెగ్యులర్ ఎంఈవోలు మాత్రమే పనిచేస్తున్నారని, 1967 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులు,7136 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు,8185 ఎస్జీటీ పోస్టులతో పాటు వందల సంఖ్యలో ఇతర ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇన్ని ఖాళీలతో విద్యా వ్యవస్థ ఎలా ముందుకు పోతుందని ప్రశ్నించారు.రాష్ట్రంలోని కొన్ని పాఠశాలలకు మాత్రమే మన ఊరు,మన బస్తీ-మనబడి కింద సౌకర్యాలు కల్పించి మిగతా పాఠశాలలను విస్మరించడం తగదని, అన్నిప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సౌకర్యాలు కల్పించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న డీఏ లు విడుదల చేయాలని, నెలల తరబడి ఈ-కుబేర్‌లో చెల్లించకుండా ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేయాల ని, ప్రతి పాఠశాలకు అటెండర్, స్కావెంజర్లను నియమించాలన్నారు.

అధ్యాపక జ్వాలసంపాదకులు పి.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభంనాటికే విద్యార్థులందరికి పాఠ్యపుస్తకాలు,నోటు బుక్కులు, ఏక రూప దుస్తులు అందిస్తామని చెప్పి న ప్రభుత్వం ఇప్పటికి అరకొరగానే అందించిందని ,కావున విద్యార్థులందరికీ పూర్తిస్థాయిలో వెంటనేఅందించాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగులను మానసిక ఆందోళన,అభద్రతకు గురిచేస్తున్న సీ పీ ఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, కేజీబీవీ,మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిం చాలని,హెల్త్ కార్డుల సక్రమ అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రవీందర్, నరసింహులు, కొమ్మయ్య, రామస్వామి, లింగారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్స్ మహేందర్‌రెడ్డి, జాన్‌నాయక్, అరుణాదేవి, మండలాల బాధ్యులు రఘువీర్, సర్దార్, కుర్ర రమేష్, బాలాజీ, ఆనందచారి, అశోక్, రాజ్‌కుమార్, రవీందర్, విఠోభా, కృష్ణ, సత్యనారాయణ, శ్రీధర్, నాగేశ్వరరావు, కిషన్, చంద్రమౌళి, శ్యాంసుందర్, సదానందం, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిశీల శక్తుల ఐక్యతతోనే సనాతన ఫాసిస్ట్ దాడులను ఎదుర్కోవాలి



నవతెలంగాణ-హనుమకొండ

భారతదేశంలో హేతువాదులు, అంబెద్కర్ వాదులు, ప్రగతిశీలవాదులపై సనాతన ఫాసిస్ట్, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు చేస్తున్న దాడులు, హత్యలను ప్రగతిశీలవాదులుఐక్యతతో ఎదురుకోవాలని విముక్త చిరుతల కక్షి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ లో భీమ్ఆర్మీ వ్యవస్థాపకులు, ఆజాద్ సమాజ్‌పార్టీ జాతీయఅధ్యక్షులు చంద్రశేఖర్ ఆజాద్‌పై ఆర్ఎస్ఎస్, బిజెపి గుండాలు జరిపిన హత్యాయత్నాన్ని ఖండిస్తూ హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్లో గురువారం ప్రజాసంఘాలు చేసిన నిరసన కార్యక్రమంలో జిలుకర శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఫాసిస్ట్, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా దేశ ప్రజలను చైతన్యం చేస్తున్న భీమ్ ఆర్మీ నాయకుడు చంద్రశేఖర్ ఆజాద్ పై దాడి దేశ మూలవాసి ప్రజలందరిపై చేసినదిగా చూడాలని, ప్రశ్నించే గొంతుకలు, ప్రజాస్వామికవాదులపై బిజెపి చేస్తున్న మారణహోమాన్ని దేశ ప్రజలు కలసికట్టుగా ఎదుర్కోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి స్టడీ ఫోరం వ్యవస్థాపక చైర్మన్‌సాయిని నరేందర్ మాట్లాడుతూ బిజెపి అధికారంలో లేనప్పటి నుండే ప్రశ్నించే ప్రగతిశీల వాదులు, హేతువాదులు, అంబేద్కర్‌వాదులను హత్యలు చేస్తూనే ఉన్నారని, బిజెపి అధికారంలోకి వచ్చాక ఉత్తరప్రదేశ్‌లాంటి రాష్ట్రాల్లో హత్యలు మరింత పెరిగాయన్నారు. బహుజనులు మతోన్మా దుల ఉచ్చులో పడకుండా చైతన్యపరచాలని ప్రశ్నించే గొంతులు, ప్రగతిశీల, కమ్యూనిస్టులు, బిజెపి, ఆర్ఎస్ఎస్ లను వ్యతిరేకించే శక్తులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య, విసికె రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుపల్లి ఆనంద్, రాష్ట్ర కార్యదర్శులు కొయ్యడ కిరణ్‌కుమార్, అయిరబోయిన బిక్షపతి, విసికె హన్మకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల అనిల్, వరంగల్ జిల్లాఇంచార్జీ కన్నాల రవి, కాంగ్రెస్ నాయకురాలు సింగారపు అరుణ, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, పుట్ట రవి, సిపిఎం జిల్లా నాయకుడు చుక్కయ్య, కెయు జాక్ నాయకుడు మంద వీరస్వామి, చాపర్తి కుమార్‌గాడ్గె, ఐతంసగేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్‌రావు, అర్జున్, తెలంగాణ కొమురన్న, సిద్ధారాజుయాదవ్, న్యాయవాదులు జెజె.స్వామి, రాచకొండ ప్రవీణ్ కుమార్ పాల్గొని చంద్రశేఖర్ ఆజాద్‌పై జరిగిన హత్యాయత్నాన్ని ఖండించి మాట్లాడారు.

మోసాల పార్టీలను పాతరేద్దాం : మాజీ ఎమ్మెల్యే దొంతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

దొంక బాజీ పార్టీలను పాత రేయాలని, రోజుకో మాట పూటకు, అబద్ధం మాట్లాడే తుపాకి రాముడు కెసిఆర్ మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని ఎల్లాయిగూడెం, మాధవనగర్, చెరువుకొమ్ముతండా, చింతల్ తండా, నక్కలగుట్ట తండా, బోడ మాణిక్యం తాండ గ్రామ పంచాయతీల పరిధిలోని హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభించారు. మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ కర్ణాటకలో వచ్చిన ఫలితమే తెలంగాణలో సునామీలా రాబోతుందని, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని మోసం చేసిన సీఎం కెసిఆర్‌కు వచ్చేఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. మంత్రి కేటీ ఆర్ ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలవడం తోనే బిజెపి, బీఆర్ఎస్ వేర్వేరు కాదనిమరోసారి స్పష్టమైందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రకు భయపడి అభ్యర్థిత్వాన్నిరద్దు చేయించిన మోడీ దురుద్దేశంతోనే రాహుల్ గాంధీని క్వార్టర్స్ ఖాళీ చేయించారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీ తిపై మాట్లాడుతున్న కేం ద్ర ప్రభుత్వ పెద్దలు కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో పండించిన ధాన్యమును కొనే దిక్కులేదు కాంట వేసిన ధాన్యానికి క్వింటాకు 12 కిలోల తరుగు ఇదేనా రైతుప్రభుత్వం,బిఆర్ఎస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని నిరుద్యోగులకు వార్షిక క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షలకు పెంచుతామని, ఇల్లు లేని బీదలకు డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని,భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12వేల కూలి బందు ఇస్తామని,ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వ ప్రీమియం చెల్లించే విధంగా నిర్ణయం తీసుకుంటామని,ప్రజల సంపద ప్రజలకే చెందేలా ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకుందామన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన విసుగెత్తి ఎల్లాయి గూడెం గ్రామానికి చెందిన యువ నాయకుడు ఈశ్వర్ దొంతి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,ఓబీసీ జిలా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్,కిరణ్ గౌడ్, సర్పంచ్ తూటి పావనిరమేష్, భద్రునాయక్, ఎంపీటీసీ రమాబాయి, మైభూసింగ్‌రాథోడ్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్,మండల నాయకులు భూక్య మోహన్ నాయక్,ధన్సింగ్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కనకమల్లు,బాణోత్ రమేష్ నాయక్, రాందాస్, నర్సునాయక్, పులిషేరు రాజేందర్, బాలు నాయక్, శంకర్,హనుమనాయక్, రవినాయక్, ప్రభాకర్, భాస్కర్, రాందాస్, సతీష్, గోవింద్, రూపిక శ్రావణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, పురుషోత్తం సురేష్, ఉప సర్పంచులు బాణోత్ వీరన్న, లింగస్వామి, భూక్య సురేష్, కూస సుదర్శన్, మల్లారెడ్డి, భిక్షపతి, జోరు వీరయ్య, చేవ్వా వెంకన్న, అబ్బయ్య, ధరావత్ ప్రవీణ్, అఖిల్, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో నేతల పూజలు





నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎక్సైజ్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని తొలి ఏకాదశి సందర్భంగా గురువారం కుటుంబ సమేతంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల తొలి పండుగ ఏకాదశి పర్వదిన సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతోని సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని కోరుకున్నట్టు తెలిపారు.

తొలిఏకాదశి పర్వదిన సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుప్రజల తొలి పండుగ ఏకాదశి పర్వదిన సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతోని సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్టు తెలిపారు. అదేవిధంగా ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదినశుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులకు త్యాగానికి ప్రతిరూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాని రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని మనసారా భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొడిపాక గణేష్, సందుపట్ల ధనరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిని, మండల సమన్న, దేవాలయం కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు అండగా ఉంటా : నాగుర్ల



నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారులందరికీ గుర్తింపు ఉంటుంది. మీకు నేను అండగా ఉంటానని రాష్ట్ర రుణ విమోచన కమిటీ చైర్మన్ నాగుర్ల వెంకన్న భరోసా ఇచ్చారు. గురువారం గూడెప్పాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారులు ఎవరు అధైర్య పడవద్దని వారికి గుర్తింపు పదవులు అంది వస్తాయని అన్నారు.ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ దష్టికి తీసుకుపోతానని అన్నారు. స్వరాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులు వారికి తగిన ప్రతిఫలం ఉంటుందన్నారు. ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని మీకు నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం ఉద్యమకారుడు మహమ్మద్ బాబుమియాతొ కలిసి బక్రీద్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ బాబుమియా ఉద్యమకారులతో కలిసి నాగుర్ల వెంకన్నకు ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు, ఉద్యమకారులు ఎర్రన్న,లక్ష్మారెడ్డి, పెరుమాండ్ల ఇమ్మానియేల్, గుండెబోయిన శివ,కాల సాంబ రెడ్డి, నాగుర్ల యువసేన నాయకులు పాల్గొన్నారు.

బోనమెత్తిన జెడ్పీ చైర్ పర్సన్



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామంలో ప్రతి ఏడాది ఆషాడ మాసంలో యాదవ కులస్తులు తమ కులదైవమైన బీరన్న బోనాల ఉత్సవాలను గురువారం నిర్వహించగా వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి పాల్గొని బోనమెత్తుకొని మహిళలతో కలిసి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో తోటి మహిళలతో కలిసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో తులతూగాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, యాదవ సోదరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ ఎంపికకు దరఖాస్తులు

నవతెలంగాణ-హనుమకొండ

జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికై ఆసక్తి అర్హత కల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా డీఈవో అబ్దుల్ హై ఒక ప్రకటనలో కోరారు దరఖాస్తులు http://nationalawardstoteachers.education.gov.in జూన్ 23 నుంచి 15 జూలై వరకు అందుబాటులో ఉంటాయి. దరఖాస్తు చేసుకొనే ఉపాధ్యాయులు ఈ క్రిం ది యాజమాన్యాల లో పనిచేసే వారై ఉండాలి. ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రాథమిక ,ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వంచే గుర్తించబడిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, కేంద్ర ప్రభుత్వంలో నడపబడుతున్న కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్లో ,అటామిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ చే నడపబడుతున్న పాఠశాలలు ఏకలవ్య మాడల్ ఆశ్రమ పాఠశాలలు ,సెంట్రల్ బోర్డ్ సెకండరీ ఎడ్యుకేషన్‌చే అఫిలేషన్ పొందిన సంస్థలు , ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ పొందిన పాఠశాలల ఉపాధ్యాయులు అర్హులు, కనీసం 10 సంవత్సరాల సర్వీసు కలిగి ఉండాలన్నారు. ఎంపికకు సంబంధించిన ప్రక్రియ, విధి విధానాల గురించి నేషనల్ అవార్డ్స్ ఫర్ టీచర్స్-2023 వెబ్సైట్ చూడగలరు. ఎంపిక ప్రక్రియ ఈ కింది షెడ్యూల్ ప్రకారము నిర్వహించబడును 23 జూన్ నుంచి 15 జూలై వరకు ఆన్లైన్లో అర్హత గల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవచ్చు 16 జూలై నుంచి 25 జూ లై వరకు జిల్లా, ప్రాంతీయస్థాయి ఎంపిక పూర్తి అవుతుందని ఆసక్తి, అర్హత కలఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో నేతల పూజలు



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానములో తొలిఏకాదశి పండుగ సందర్భంగా ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు మహాగణపతి పూజ, మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7 నుండి12 వరకు సహస్ర గట్టాభిషేకం నందు వర్షాలు సమద్ధిగా కురువాలని పంటలు బాగా పండాలని ఒంటిమామిడిపల్లి గ్రామాల నుండి మహిళలు బిందెలతో నీరు తెచ్చి లింగానికి అభిషేకం చేశారు. ఉ.7గం నుండి అమ్మవారు శాకాంబరీ అలంకరణలో (వివిధ కూరగాయలతో అలంకరణ) దర్శనమిచారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, దేవాలయ చైర్మన్ మజ్జిగ జయపాల్,ఎంపీటీసీ కొత్తూరి కల్పన మధుకర్, దేవాలయ మాజీ చైర్మన్ మునిగాల సంపత్ కుమార్, దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్, వినాయక్ జోషి, ధర్మకర్తలు మందపూరి రాజబాబు, పొన్న వీరస్వామి, బండి సాయిలు, రామిండ్ల స్వప్న, మాడిశెట్టి లక్ష్మణ్, అబర్ల సాయిలు, గోక రాజు, బొల్లేపల్లి వెంకటేశ్వర్లు, పాక ఉపేందర్, మండల సత్యం, మండల సమ్మిరెడ్డి, చేవ్వ రాజు, మాజీ ధర్మకర్త సింగారపు రాజు, బోల్లేపెల్లి పరమేష్, అర్చక సిబ్బంది, దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

లింగమంతుల స్వామి ఆలయ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-బయ్యారం

మంత్రి సత్యవతి రాథోడ్ నిధుల నుండి మండలంలోని లింగమంతుల స్వామి ఆలయ రోడ్డు మంజూరు అయిన సందర్భంగా గురువారం రోడ్డు పనులను పరిశీలించి, మంత్రికి ప్రజలు కతజ్ఞతలు తెలిపారు. రోడ్డు మంజూరు విషయంలో ప్రత్యేక చొరవ చూపినందుకు జిల్లా పరిషత్ చైర్మన్ కుమారి బిందుకి, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డికి జగ్గుతండా ఎంపీటీసీ తమ్మిశెట్టి కుమారి, ఉప సర్పంచ్ గుంజా వీరస్వామి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నో సంవత్సరాల రోడ్డు సమస్యకు పరిష్కారం దొరికిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, గుట్టయ్య, వీరభద్రం, వెంకటేష్, రాజు,. రైతులు బాబురావు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీరన్న దేవాలయానికి రూ.1లక్ష విరాళం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని బేరువాడ కురుమ కుల దైవం శ్రీ బీరప్పస్వామి తొలిఏకాదశి పురస్కరించుకొని బోనాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గుడి నిర్మాణానికి సహకరిస్తూ జిల్లా సర్పంఎష్ల ఫోరమ్ అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ రావు కురుమ కుల పెద్దలు ముదిగిరి సాంబయ్య, జూకంటి బాల కొమురయ్య లకు అందచేశారు. బెరువడ కురుమ కులస్తులు సత్యనా రాయణ రావు సన్మానించడం జరిగింది.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి

ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపు



నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని ప్రజాసంఘాల ఐక్యవే దిక సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, అల్లి శ్రీనివాస్ రెడ్డిలు పిలుపునిచ్చారు. గురువారం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని నాలుగవ వార్డు గాంధీపురంలో ఇంటింటి సర్వే చేసి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మెట రాజమౌళి అల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి మోదీ ప్రభుత్వం రాష్ట్రంలో టిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో కార్మిక కర్షక కూలీ రైతు వత్తి వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కార్పొరేట్ సంస్థలకు బడా బాబులకు దోషి పెడుతున్నటువంటి పరిస్థితి ఉన్నదని విమర్శించారు. ఈ రెండు ప్రభుత్వాలు ప్రజా సమస్యలు మరిచిపోయి వచ్చే ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రజలను అడిగి తెలుసుకున్న సమస్యలు ఇంటి స్థలం ఉన్న ఇల్లు కట్టుకొని పరిస్థితి ఉన్నది అన్నారు కొంతమందికి ఇంటి నంబర్లు రాక పిల్లల చదువులకు సర్టిఫికెట్ల కోసం ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ఇంటి మీటర్లు లేక చీకట్లో ఉండే పరిస్థితి ఉందని అన్నారు. మరి కొంతమంది భూమికాస్తులో ఉన్న ధరణిలో పేర్లు ఎక్కకపోవడం వలన ఇబ్బంది పడుతున్నట్లు తెలియజేశారు కొంత మంది అర్హులై ఉన్న పెన్షన్ రాక ఇబ్బంది పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా తదితర సమస్యల కోసం వచ్చేనెల మూడవ తారీఖున జరిగే కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గండమల్ల ఉప్పలయ్య. షేర్ల శ్రీనివాస్. నరసయ్య. జంగ మునేందర్. బుల్లెద్దు మధు. చారి. ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

నవతెలంగాణ-మరిపెడ

అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. గురువారం మండలంలోని అబ్బాయిపాలెంలోరాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని వారందరికీ గతంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నేటికీ అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వే ఆధారంగా లక్షలాది మంది పేదలు ఇళ్ల స్థలాలు లేవని తేలిందని తెలిపారు. వారందరూ ఆనాడే ఆన్లైన్లో ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సర్వే చేయగా సర్వే చేసిన డబ్బులు అన్ని మీసేవ ద్వారా ప్రభుత్వం పోగు చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలను గుర్తించి వారందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో సిఐటియు జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జినక సైదులు, జినక జామ్మూర్తి, ఎర్ర వెంకన్న, బాలకష్ణ, జిన్న మైసయ్య , ఉదయ్, రవి, చంద్రశేఖర్, ఉపేందర్, తదితరులు ఉన్నారు.

పోడు భూముల పంపిణీపై సన్నాహక సమావేశం



నవతెలంగాణ-బయ్యారం

ఈనెల 30న పోడు పట్టాల పంపిణీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో గురువారం మండలంలో ముందస్తు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికి పోడు సమస్యను పరిష్కరించలేక పోయాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం సీఎం కేసిఆర్ దీని పై దష్టి పెట్టి పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు పోడు పట్టాలు మంజూరు చేస్తూ ఈ నెల 30 న రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసుకోబోతున్నాం అని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరుగుచున్నదని, పోడు పట్టాలు పంపిణీలో రాష్ట్రంలోనే మన జిల్లా రెండవ స్థానంలో ఉన్నందున ఈ కార్యక్రమానికి ప్రజలను, లబ్ధిదారులను తరలించడానికి ప్రభుత్వం బస్సులను ఏర్పాటు చేస్తున్నందున పెద్ద ఎత్తున పోడు పట్టాల లబ్ధిదారులను తరలించాలని అన్నారు. దీనికి ఎంపీపీ, ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో కషి చేసి లబ్ధిదారులను, ప్రజలను ఎక్కువ సంఖ్యలో తరలించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తహశీల్దార్ రమేష్, ఎంపిడివో బివి.చలపతిరావు, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

గాయకుడు సాయిచంద్‌కు ఘన నివాళులు



నవతెలంగాణ-గార్ల

ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ వి. సాయి చంద్ మరణం తీరని లోటని అఖిలపక్షం నాయకులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కందునూరి శ్రీనివాస్, జి.మురళితారక్,వై.కృష్ణారెడ్డిలు అన్నారు. గుండెపోటుతో మరణించిన గాయకుడు సాయిచంద్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ గురువారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు యం.గిరిప్రసాద్,టి.నాగేశ్వరరావు, జి.గణేష్,బి.రాంసింగ్, నాగరాజు ఉన్నారు.

కేసముద్రం రూరల్ : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ గాయకుడు సాయిచంద్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ..ఇనుగుర్తి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి, పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ఎంపీటీసీ పింగిళి రజిత శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం కొవ్వొత్తులతో సాయిచంద్ చిత్రపటం వద్ద నివాళులర్పించి సాయిచంద్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యదర్శి గండు నాగన్న, బీజేపీ నాయకులు పోలెపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మలిశెట్టి శ్యాం, పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, కళా కారులు తమ్మడపల్లి పవన్, సీనియర్ నాయకులు పింగిళి శ్రీనివాస్, నాయకులు సత్తూరి యాదగిరి, నాగెల్లి కిరణ్, దార్ల రాంమూర్తి, బూర రాజేష్, చీదురు రాము, పప్పుల వెంకన్న, కందునూరు పెద్ద వెంకన్న, చిన్న వెంకన్నలు పాల్గొన్నారు.

నర్సింహులపేట : సామాజిక ఉద్యమ గాయకుడు. తెలంగాణ ప్రభుత్వ గిడ్డంగుల కార్పోరేషన్ ఛైర్మెన్ సాయి చంద్ అకాల మరణం సామాజికోద్యమాలకు తీరని లోటని కేవీపీఎస్ మండల కమిటి పేర్కొన్నది ఈ మేరకు కేవీపీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు కురంది సురేష్,మందుల యాకుబ్ గురువారం. ఒక ప్రకటనలో ఆయన మృతి పట్ల ప్రఘాడ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రఘాడ సానుభూతి ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో సామాజికంగా వెనుకబడిన తరగతులను చైతన్యం చేయటానికి తన మధురమైన గొంతు ఎంతగానో ఉపయోగపడిందన్నారు చిన్న వయసులోనే గొప్ప కళాకారుడుగా ఎదిగాడని చెప్పారు. అనేక అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభల్లో ఆయన గొంతుతో ఆలపించిన పాటలతో అనేకమందికి ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపాయన్నారు.కుల వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక పాటలు పాడారని చెప్పారు. ఆయన కాలమరణం సామాజిక ఉద్యమాలకు తీరనిలోటని వారు పేర్కొన్నారు. కెవిపిఎస్ ఆయన మతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తుందన్నారు

ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనిని కలిసిన ఉద్యోగులు

సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా : తమ్మినేని



నవతెలంగాణ-పెద్దవంగర

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004 ముందు వివిధ నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు నర్సింహామూర్తి, కలకొట్ల చిరంజీవి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కు తమ సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు మెమో నెంబర్ 57 ను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో అమలు చేసిన మెమో నెంబర్ 57ను తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు? తద్వారా రాష్ట్రంలో 9 వేల మంది ఉద్యోగస్తులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2004 ముందు జారీ చేసిన ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగస్తులకు కూడా సీపీఎస్ విధానం అమలు చేయడం దారుణం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. రాష్ట్రంలో వెంటనే మెమో నెంబర్ 57 ను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. తమ్మినేని కలిసిన వారిలో తెలంగాణ ఉద్యోగుల పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు గుంటి వేణుగోపాల్, సంతోష్ కుమార్, బచ్చ రఘు, రాజేందర్ రెడ్డి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

మద్యంషాపులపై నియంత్రణ లేని అధికారులు

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్



నవతెలంగాణ-నర్సింహులపేట

మద్యం దీనికి పెద్దగా పరిచయం అవసరం లేదు ఆదాయం కోట్లలో సంపాదించుకునే సాధనం దీనిని కొందరు ప్రభుత్వ నిర్వహించిన వేలంపాటలో కోట్ల రూపాయలను ఖర్చు చేసి మద్యం షాపులను దక్కించుకొని షాపుల నుండి నేరుగా గ్రామాలలో ఉన్న బెల్టు షాపులకు అమ్ముకుంటూ లక్షల్లో సొమ్ము చేసుకుంటూ ప్రజలను పీడిస్తున్న నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోతుంది అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ విచ్చల విడిగా బ్రాందీషాపు యాజమాన్యులు మద్యం అధిక ధరలుఅమ్ముతున్నారని అన్నారు. నర్సింహులపేట మండల ప్రజలు వాపోతున్నారు. వైన్స్ షాప్‌లో దొరకని సరుకులు పక్కనే ఉన్న బెల్టు షాపులో అధిక ధరలకు అమ్ముతున్నారని వైన్ షాప్ లో దొరకని సరుకులు గ్రామాలలోని చిన్న బెల్ట్ షాపులో అధిక ధరలకు అమ్ముతున్నారని ఆ సరుకు వారికి ఎక్కడి నుండి వస్తుందని మండల ప్రజల ప్రశ్నిస్తున్నారు. అసలు నియంత్రించాల్సిన అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు ఏ ఒక్క బెల్ షాపుల పై తనిఖీలు చేసిన పాపాన లేదు ఎందుకంటే వాళ్లకు మామూలు మూడుతున్నాయని ఆయన అన్నారు. పేద,మధ్య కుటుంబాలు అధికధరలతో ఒక క్వార్టర్ కు అదనంగా రూ.30లు వెచ్చించి తాగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇంత అవినీతి జరుగుతున్న అధికారులు మాత్రం మామూలు మత్తులో ఉన్నారని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్టు షాపులపై తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలని అధికారులను ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎంఆర్పి రేట్లు అమ్మాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమ గోవర్ధన్



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమ గోవర్ధన్ అన్నారు. మండలంలో ప్రగశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా మూడోవ మహాసభ సందర్భంగా గురువారం మండలంలోని సంతరోడ్ వద్ద నుండి రామాలయం సెంటర్ మీదుగా బయ్యారం గ్రామ పంచాయతీ సెంటర్ వరకు (వి.బి.టి కళ్యాణ మండపం) దాకా భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం పివైఎల్ బిగి పిడికిలి జెండాను పీవైఎల్ జిల్లా అధ్యక్షులు సోమ పాపయ్య ఆవిష్కరించారు. అనంతరం పివైఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య అధ్యక్షతన ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ 3వ, మహాసభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సామ గోవర్ధన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉందని నిరుద్యోగ సమస్యను పరిష్కరించి యువకులను కాపాడాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని అన్నారు. యువత యొక్క శక్తి సామర్థ్యాలను పాలకవర్గాలు ఉపయోగించుకున్నట్లయితే దేశం అభివద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని ఆలా ఉపయోగించుకోవడానికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.

ఉపాధి అవకాశాలను కోల్పోయిన యువత వివిధ రకాల మత్తు పాన్యాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మరోవైపు యువత యొక్క బలహీనతలను పాలకవర్గ రాజకీయ నాయకులు తమ పదవులను కాపాడుకోవడానికి వాడుకుంటున్నారని తెలిపారు. వారితో అనేక రకాల దాడులు దౌర్జన్యాలు చేపిస్తున్నారని దీంతో రాష్ట్రం లో రోజురోజుకు సమస్యలు తీవ్రమవుతున్నాయని అన్నారు. టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిర ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రపంచంలోని అనేక దేశాలలో వివక్షత అణిచివేత కొనసాగుతుందని అదేవిధంగా మనదేశంలో కూడా దళితులు ఆదివాసీలు మైనార్టీలపై ప్రభుత్వాలు దాడులు కొనసాగిస్తున్నాయని అన్నారు. దేశ భవిష్యత్తు యువత నిర్దేశిస్తుందని దేశంలో 60 కోట్లకు పైగా ఉన్న యువతరం యొక్క శక్తిని గుర్తించడంలో వారికిఉపాధిని కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఫలితంగా నేడు ఉపాధి అవకాశాలు దొరకక యువకులు తప్పుడు మార్గాల్లో ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువత భగత్ సింగ్, అల్లూరి, ఆజాద్, పగడాల వెంకన్న, తుడుం రామయ్య, రాజగురు, సుఖదేవ్, బండారి శ్రీను అనేక మంది అమరవీరుల వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని సమసమాజ స్థాపన కోసం పోరాడాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని తాను యువతకు పిలుపునిచ్చారు.

అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ పాలకవర్గాలు ప్రజలను పథకాల పేరుతో మోసం చేస్తున్నాయని నేడు కూడా ఎన్నికలు సమిపిస్తున్న సందర్భంలో దళితులకు పది లక్షలు ఆదివాసీల పేదప్రజలకు పోడు భూములకు పట్టాలిస్తానని బీసీలకు కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తామని మరోసారి అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలని కొనసాగిస్తూ మరోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తుందని నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత అర్థం చేసుకొని తమ హక్కుల సాధన కోసం నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యువజన సంఘం త్రివేల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల లక్ష్మీనారాయణ, మాజీ పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు జి.సక్రు, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, బయ్యారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష్ పాల్గొని ప్రసంగించారు.

గ్రామాల్లో ఘనంగా తొలిఏకాదశి పర్వదిన వేడుకలు



నవతెలంగాణ-నర్సింహులపేట

మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామిఆలయంలో శివాలయములో. తిరుపతమ్మ గుడిలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయాల్లో గురువారం ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు. కుంకు అర్చనలు. అభిషేకాలు. వివిధ గ్రామాల వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు నందనాచార్యులు మాట్లాడుతూ ప్రతీయేటా తొలి ఏకాదశి స్వామివారి దర్శనం వందల మంది భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ బాబు, శివాలయం అర్చకులు దేవేందర్‌శర్మ దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ మార్కా శేఖర్, ఆలయ అర్చకులు రాంబాబుతోపాటు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కురుమ గొల్ల సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని కురుమగొల్ల సంఘం సభ్యుల నుండి ప్రతి ఇంటి నుండి ఒక బోనం వాడవాడల తిరుగుతూ బీరన్న దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల సమర్పించారు.

ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు కుండె ఐలయ్య , కంచ ఐలయ్య, యారా ముత్తయ్య, అల్లి బీరయ్య, కుండే బాల కుమార్, బీరయ్య ,కుండే వీరయ్య, కంచ శ్రీనివాస్, కంచ కుమారస్వామి, కంకల కుమారస్వామి, కంకల దేవయ్య, బీరయ్య శ్రీనివాస్, కెంచ విజేందర్, కంచ సుమన్ , కంచ కటయ్య ,భద్రయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఖమ్మం సభను జయప్రదం చేయాలి : ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభ ను జయప్రదం చేయాలని అనుమానుల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు గురువారం మండలంలోని నాంచారి మడూరు గ్రామంలోని స్థానిక రెడ్డి గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొని ముఖ్య నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ జులై 2న ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ సమక్షంలో చేరబోతున్నట్లు పేర్కొంటూ జరిగే ఈసభకు పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, ప్రజలను కనీసం 35 వేల మందిని తరలించాలని నాయకులకు పిలుపునిస్తూ ఈసభ తెలంగాణ దశ దిశను మార్చే సభ అని తెలుపుతూ ఈ సభ ద్వారా రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఏర్పడుతుందని పాలకుర్తిలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రతి గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అట్టి సమస్యలను తీరుస్తూ ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి గడపగడపకువెళ్లి ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్,పాలకుర్తి బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మాజీ బ్లాక్ అధ్యక్షుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,తొర్రూర్ మండలాధ్యక్షులు జక్కుల రామ్ రెడ్డి,చెవిటి సధాకర్,రాయపర్తి మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, పెద్ద వంగర మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, పాలకుర్తి మండల అధ్యక్షుడు గిరగాని కుమార్,కొడకండ్ల మండల అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్, తొర్రూర్ మున్సిపాలిటీ ఒకటవ కౌన్సిలర్ భూసాని రాము పాల్గొన్నారు.

రైతు సంతోషంగా ఉంటేనే మనం బాగుంటాం

ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క



నవతెలంగాణ-కొత్తగూడ

రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రంతో పాటు మనము బాగుంటామని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గురువారం వివిధ కార్యక్రమాల్లో భాగంగా కొత్తగూడలో పర్యటించిన ఎమ్మెల్యే సీతక్క కొత్తగూడ నుండి రాంపురం వెళ్లే క్రమంలో పెగడపల్లి గ్రామ సమీపంలో ఓ రైతు పొలంలో దుక్కి దున్ని విత్తనాలు వేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయ అధికారుల సూచనలతో పంటలు పండించాలని, రసాయన ఎరువులకు దూరంగా ఉండి సేంద్రియ ఎరువులతో పంటలుపండించే అధిక దిగుబడులను పొందాలని ఆకాంక్షించారు. సీతక్క వెంట ఎంపీపీ భారత్ విజయ రూప్ సింగ్, జడ్పిటిసి పులస%శీ% పుష్పలత, టీపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సంకరబోయిన మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీను,మాజీ జెడ్పిటిసి కందిమల్ల మధుసూదన్ రెడ్డి,వైస్ ఎంపిపి కాడబోయిన జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు గంజాయి రవాణాదారుల అరెస్ట్

నాలుగు కేజీల రెండు గంజాయి, ద్విచక్ర వాహనం స్వాధీనం



నవతెలంగాణ-తొర్రూరు

ద్విచక్ర వాహనంపై గంజాయి రవాణాచేస్తూ అను మానాస్పద స్థితిలో సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు గు రువారం అదుపులోకి తీసుకు న్నారు. సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు పట్టణంలోని కిరాణా మార్చంట్ ఫంక్షన్ హాల్ వద్ద గురువారం ఎస్సై గంద్రాతి సతీష్ తన సిబ్బంది తో వాహన తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం పై వస్తు పోలీస్ వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని పరిశీలించగా వారి దగ్గరవున్నా పాకెట్స్‌లో ఎండుగంజాయి లభించిందని సిఐ సత్యనారాయణ తెలిపారు. తొర్రూరు లెనిన్ నగర్‌కు చెందిన శివరాత్రి అనిల్, పార్క్ బజార్ కు చెందిన చార్ల గణేష్ లను అదుపులోకి తీసుకొని విచారించగాఇద్దరు వ్యక్తులు విశాఖపట్నం జిల్లాలో నుండి గంజాయి కొనుకొని వచ్చి తొర్రురు నందు అమ్మడానికి వచ్చారు అని తెలిపినారు. వారి దగ్గర నుండి రూ.40 వేల విలువచేసే 4 కేజీల ఎండుగంజాయి, 60 వేల రూపాయల విలువచేసే ఒక ద్విచక్ర వాహనం సూపర్ స్పెండర్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు తాము పని చేసి వచ్చే డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో గంజాయి తీసుకొని వచ్చి తొర్రురు నందు యువతకి విక్రయించి వచ్చిన డబ్బులు జల్సాలు చేస్తున్నట్లు సిఐ సత్యనారాయణ పేర్కొన్నారు.

ఎస్‌బీఐ బ్యాంకులో దొంగల హల్‌చల్



నవతెలంగాణ-బయ్యారం

మండలకేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో బుధవారం రాత్రి దొంగల హల్చల్ చేసి దొంగత నానికి యత్నించారు. బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసేందుకు ప్రయత్నం చేశారు. బ్యాంకు వెనుక ద్వారానికి ఉన్న గ్రీల్ తొలగించి, తాళాన్ని పగలగొట్టి లోపలకు ప్రవేశించినట్లు తెలుస్తుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం బ్యాంకు శుభ్రం చేసేందుకు స్వీపర్ పద్మ వచ్చి చూడగా వెనుక గేటు తాళం తొలగించి ఉన్నది గమనించి ఆమె బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ కు ఫోన్ చేయగా ఆయన సంఘటన ప్రాంతానికి వచ్చి పరిశీలించి, బ్యాంకు లోపలకు దొంగలు వెళ్లినట్టు గుర్తించి, స్థానిక పోలీసులకు సమాచారం అందజేయడం జరిగింది. సీసీ కెమెరాలను పరిశీలించిన అనంతరం పూర్తి వివరాలు తెలుపుతామని బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. సంఘటన స్థలాన్ని సిఐ బాలాజీ, ఎస్ఐ రమాదేవి పరిశీలించారు. మేనేజర్ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీం తో పరిశీలన చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాదేవి తెలిపారు.

ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నర్సింహులపేట

మండలంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. స్థానిక ఎంపీడీవో రెడ్డి సామాజిక వర్గానికి ప్రిఫరెన్స్ ఇస్తున్నట్లు, బహుజన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీలను చిన్న చూపు చూస్తున్నాడనే ఆరోపణ ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. స్థానిక ఎంపీడీవో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వాడు కావడం ఆ వర్గానికే ప్రాథమిక ఇస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి ముందు ప్రాధాన్యత ఇస్తూ, వారిని గౌరవ మర్యాదలతో పలకరిస్తాడు. ఇతర కులస్తులు ఎవరైనా, ఏదైనా సమస్యపై అడుగుతే.. కోపగించుకోవడంతో అక్కడ చెప్పే సమస్యను కూడా చెప్పకుండా వెనుతిరిగి పోయిన సందర్భాలు చాలానే ఉన్నాయని పలు ఆరోపణలు ఉన్నాయి.

అభివృద్ధిని అడ్డుకుంటున్న అటవీశాఖ అధికారులు

ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో గుంతల పూడ్చివేత



నవతెలంగాణ-కొత్తగూడ

నర్సంపేట నుండి కొత్తగూడకు వచ్చే రోడ్డు పాకాల నుండి కొత్తగూడ వరకు రోడ్డు పనులకు నిధులు మంజూరు అయినప్పటికీ అటవీశాఖ అధికారులు అటు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గురువారం ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి గాదేవాగు వద్ద ఏర్పడ్డ గుంతలలో డస్ట్‌తో కూడిన కంకరను పోసి చదును చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో వెనుకబడిన ప్రాంతంగా కొత్తగూడ గంగారం మండలాలు ఉన్నాయని ఈ మండలాలకు రోడ్లు మంజూరు అయినప్పటికీ ఫారెస్ట్ అధికారులు అనుమతులు ఇవ్వక టెండర్ పూర్తి చేసుకొని మధ్యలోనే పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో రోడ్లు అధ్వాన్నంగా తయారయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కనీసం బస్సు సౌకర్యం లేని గ్రామాలు అనేకం ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై తొమ్మిదిన్నర సంవత్సరాలు గడుస్తున్న రోడ్ల దుస్థితి ఏ మాత్రం మారడం లేదని విమర్శించారు. రోడ్ల మరమ్మతుల కోసం, నూతన రోడ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు మంజూరు చేయిస్తున్నప్పటికి అటవీశాఖ అధికారులు అనుమతులు లేవని సాకుతో అడ్డుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వెనుకబడిన కొత్తగూడ గంగారం మండలాలు అభివద్ధికి కషి చేయాలని డిమాండ్ చేశారు.

సీతక్క వెంట ఎంపీపీ బానోత్ విజయ రూప్‌సింగ్, జడ్పీటీసీ పులుసం పుష్పలత, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, టీపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరబోయిన మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్,గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగుల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి,ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు వినోద్ కుమార్,మండలనాయకులు బిక్షపతి,శంకర్, ఈర్యరమేష్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాబాయి శిక్షణ కేంద్రంలో గోరింటాకు వేడుకలు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో ఆషాడమాసం సందర్భంగా గురువారం గోరింటాకు వేడుకలు నిర్వహించినట్లు జిల్లా అధికారిని పి జయశ్రీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆషాడమాసంలో ప్రాంగణంలోని గోరింటాకు చెట్లనుండి గోరింటాకు తయారుచేసి ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న మహిళలు గోరింటాకు పెట్టుకునే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి శిక్షణ పొందుతున్న మహిళలు కార్యక్రమాన్ని సంతోషంగా జరుపుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణ సిబ్బంది పాల్గొన్నారు.

గంగ భవాని ఉత్సవాల్లో ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ గ్రామంలో యాదవ కులస్థుల ఆధ్వర్యంలో గురువారం జరిగిన గంగ భవాని ఉత్సవాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పున: నిర్మాణానికి 50 వేల రూపాయలు విరాళంగా కుల పెద్దలకు ఎమ్మెల్యే రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు యాదవ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారుడికి బీఆర్ఎస్ నేతల నివాళి



నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు,కవి గాయకులు,రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ చిత్రపటానికి ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మండల పార్టీ, గ్రామ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

నవతెలంగాణ-శాయంపేట

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆ పార్టీ రాష్ట్ర యువ నాయకులు సిరికొండ ప్రశాంత్ అన్నారు. శాయంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మారపల్లి ప్రియాంక సుమన్ దంపతుల కూతురు అక్షప్రియ కర్ణ వేదన కార్యక్రమం ఎస్‌వికెకెఫంక్షన్ హాలులో గురువారం జరిగింది. ఈ వేడుకకు ప్రశాంత్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే గౌస్, నాయకులు సాయి, రాకేష్, ఆకాష్ పాల్గొన్నారు.

ముల్కనూర్ సొసైటీకి ఆదర్శప్రాయుడు విశ్వనాథ రెడ్డి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

ముల్కనూర్ సొసైటీ కి ఆదర్శ ప్రాయుడు వ్యవస్థాపక అధ్య క్షులు దివంగత అలిగిరెడ్డి కాశీ విశ్వనాథ రెడ్డి అని ప్రస్తుత అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు.మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో విశ్వనాథరెడ్డి వర్ధంతి గురువారం జరిగింది ఈ సందర్భంగా పలువురు రైతులు విశ్వనాథ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ 1956లో విశ్వనాథ రెడ్డి స్థాపించిన సహకార సంఘం అంచెలంచెలుగా ఎదగడం గొప్పవిషయమని సభ్యుల క్రమశిక్షణ అం కితభావం సేవానిరతితోనే సాధ్యమైందన్నారు.రాబోయే రోజుల్లో విశ్వ నాథరెడ్డి స్ఫూర్తితో రైతులకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జీఎం మార్పాటి రాంరెడ్డి, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

బ్రహ్మగర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట

బ్రాహ్మణ అస్త్వ పోరాటం కొరకు జూలై 9న హైదరాబాద్ సరూర్నగర్ గ్రౌండ్లో బ్రహ్మ గర్జన నిర్వహిస్తుండగా, కార్యక్రమా వాల్ పోస్టర్ను తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం గిటార్ వరంగల్ అధ్యక్షులు మోతుకూరి రామేశ్వర రావు అధ్యక్షతన కాజీపేట పరిధిలోని మల్లికార్జున స్వామి, శ్వేతార్గముల గణపతి, అభయాంజనేయస్వామి, రైల్వే దేవాలయాలలో అర్చకులు గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ పిలుపుమేరకు బ్రాహ్మణ అస్తిత్వ పోరాటం కోసం జూలై 9 ఆదివారం హైదరాబాద్లో బ్రహ్మగర్జన నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమ వాల్ పోస్ట్ ఆవిష్కరించడం జరిగిందన్నారు. బ్రహ్మ గర్జనలో అర్చకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షులు దేవులపల్లి వాణి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయినవోలు ప్రవీణ్ కుమార్ శర్మ, ఉపాధ్యక్షులు జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ, కోశాధికారి విష్ణు దాసు వంశి, శ్రీకాంత్, రమేష్, సత్యనారాయణ, క్రాంతి కుమార్ శర్మ, అయినవోలు సాయి కష్ణ శర్మ వామన్ శర్మ, శ్రీనివాస్ శర్మ, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

డీకే శివకుమార్‌కు పద్మ శుభాకాంక్షలు



నవతెలంగాణ-పర్వతగిరి

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను బుధవారం బెంగళూరు లోని వారి స్వగృహంలో వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ మర్యాదపూ ర్వకంగా కలిసి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కర్ణాటక ఎన్నికల ఫలితాల ప్రభావం ఎక్కువగా ఉంది అని ప్రజలు బీ ఆర్ ఎస్ త్వరలోనే చరమ గీతం పాడటం ఖాయమని పద్మ తెలిపారు.

వైభవంగా బీరన్న బోనాల సంబరాలు







నవతెలంగాణ-ఆత్మకూర్

గొల్ల కురుమ కులస్తుల ఆరాధ్య దైవం బీరన్న బోనాల పర్వదినన గొల్ల కురుమ కులస్తులు అంగరంగ వైభవంగా సంబరాలను నిర్వహించుకున్నారు. గురువారం ఆత్మకూరు మండల మండల కేంద్రంలోని బీరన్న దేవాలయం కు ఆత్మకూర్,గూడెప్పాడ్ గ్రామాల నుంచి గొల్ల కురుమ కులస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో బోనాలను తయారుచేసుకొని పిల్లాపాపలతో కలిసి డప్పు చప్పులతో ఊరేగింపుగా దేవాలయంకు చేరుకున్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి , రాష్ట్ర సర్పంచ్ల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు తో కలిసి గొల్ల కురుమస్తులతో బోనమెత్తుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరన్న అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడి పంటలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని బీరన్న కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో వచ్చే బీరన్న బోనాల ఉత్సవాలను గొల్ల కురుమస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతోనే బీరన్న ఆశీస్సులతో వారి పిల్లలు చదువులో రాణించడంతోపాటు పాడిపంటలు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని ప్రగాఢ విశ్వాసంతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్, పాక్స్ చైర్మన్ ఏరుగొండ రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రజనీకార్ రెడ్డి, మత్స్యశాఖ చైర్మన్ బయ్య తిరుపతి, గొర్ల మేకల పెంపకం దార్ల మండల కార్యదర్శి కాడబోయిన రమేష్, ఓటీసీ జిల్లా చైర్మన్ చిమ్మని దేవరాజు, యాదవ సంఘం నాయకులు కాడబోయిన రవి యాదవ్,మాజీ ఎంపిటిసి పరికరాల వాసు, నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ ధూపాకి సంతోష్, ఎల్లగొండ ప్రవీణ్, గ్రామ అధ్యక్షులు బయ్య కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి అలవాల రవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : గొల్ల కురుమల ఆరాధ్య దైవం బీరన్న బోనాలను గురువారం ఘనంగా నిర్వహించారు. బీరన్నకు బోనాల తో పాటు, పాలు, నీళ్లతో, అభిషేకం చేశారు. వర్షాలు బాగా కురిసి సమద్ధిగా, పంటలు పండాలని బీరన్న దేవునికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కదారి రాజు, యాదవ సంఘం అధ్యక్షుడు ముద్దర బోయిన వెంకటేష్ యాదవ్, గడ్డం రవి, జంగం రాజు, పాక చంద్రమౌళి ,రమేష్, అల్లి సమ్మయ్య, బిక్షపతి, రాజకుమార్, బిక్షపతి, సురేందర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని గొల్ల కురుమల ఆనవాయితీగా వస్తున్న బీరన్న బోనాల పండుగను పెద్ద ఎత్తున మహిళలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుండే సురేష్ మాట్లాడుతూ, వర్షాలు సమద్ధిగా కురవాలని పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రతి సంవత్సరం గొల్ల కురుమలు దేవుణ్ణి కొడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద కుండే కట్టయ్య, గొల్ల కుండే రవి, ఆరే కట్టయ్య, కొమురయ్య, పోషాలు, భాషబోయిన సాంబయ్య, మంగసదయ, మరాఠి నరసయ్య, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్ని హత్యచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

నా కుమారులను ఉద్దేశ్యపూర్వకంగా చంపిన ఆడపడుచులు, భర్త, అల్లుళ్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గొర్రె నిహారిక పోలీసు స్టేషన్‌లో సీఐ ఒంటేరు రమేష్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామానికి చెందిన గొర్రె సుమన్, అంకుషాపురం గ్రామానికి చెందిన నిహారికలు 11 ఏళ్ల క్రితం కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. వారి వైవాహిక జీవితంలో ఇద్దరు కుమారులు గొర్రె రిషి (11), గొర్రె రిత్విక్ (10)లు జన్మించారు. ఈ క్రమంలో కొంతకాలం క్రితం తన భర్త సుమన్ మరో మహిళతో కలిసి ఉన్న ఫొటోలు సెల్‌ఫోన్‌లో లభ్యం కావడంతో తాను ప్రశ్నించగా ఆడపడుచులు తన కులాన్ని ఎత్తిచూపుతూ సుమన్‌లో తనపై ఈర్ష్య ద్వేషాలను ఉసిగొలిపి తనను చిత్రహింసలకు గురిచేసేలా తయారుచేయడంతో సుమన్ తనను విడాకులు ఇవ్వాలని మానసికంగా వేధిస్తూ హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. దీంతో ఇరువురి మధ్య మనస్పర్ధలు వచ్చి తాను పుట్టింటి వద్ద ఏడాది కాలంగా ఉన్నట్లు నిహారిక తెలిపారు. ఈ క్రమంలో తన నాలుగవ ఆడపడుచు రాంపూర్‌కు చెందిన మునిగాల రజిత కుమార్తె వివాహం మే 24న ఉన్నందున తన భర్త సుమన్ పలుమార్లు తన వద్దకు ఇంటికి రావాలని నాకు ఉండబడిన 5 ఎకరాల వ్యవసాయ భూమి, ఎల్కతుర్తిలోని 3 ప్లాట్లు, దామెరలోని ఇంటిని ఆస్థి మొత్తం నీ పేరుపై, రిషి, రిత్విక్‌ల పేర్లపై రాస్తానని నమ్మించి తీసుకువచ్చారన్నారు. మే 24న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు వివాహానికి హాజరై 25వ తేదీన ఉదయం 6 గంటలకు చేరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో దామెర గ్రామానికి వెళ్దామని నా కుమారులను స్నానం చేయించి, నేను కూడా తయారై వెళ్దామని నా భర్తకు చెప్పగా అతను పెళ్లి లెక్కలు ఉన్నాయి, లెక్కలు అయిన తర్వాత వెళ్దామని నమ్మబలికారు. దీంతో పథకం ప్రకారం మా ఆడపడుచులు మత్తుమందు కలిపిన టీ నాకు సుమారు ఒంటిగంట ప్రాంతంలో ఇవ్వగా సాయంత్రం 4 గంటల వరకు నేను గాడ నిద్రలోకి జారుకున్నానని విలపించారు.

ఈ క్రమంలో నా భర్త, ఐదుగురు ఆడపడుచులు, వారి భర్తలు, వారి కుమారులు, అల్లుండ్లు పథకం ప్రకారం నా ఇద్దరి కుమారులను రాంపూర్ చెరువులో పడి చనిపోయినట్లు పథకం సృష్టించడం జరిగిందని కన్నీటిపర్యంతమయ్యారు. నాఇద్దరు కుమారులు ఉంటే ఆస్తికి వారసులుగా ఉంటారని, వారి ఈ ఘోర పాపానికి ఒడి కట్టడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా నాకు, నా తల్లి గారికి వారందరితో ప్రాణహాని ఉందని వారు ఆస్తి కోసం ఎంతటికైనా తెగిస్తారని, నాకు రక్షణ కల్పిస్తూ, పైన తెలిపిన వారందరిపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకొని నాకు తగిన న్యాయం చేయగలరని మీ ముందుకు రావడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

ఘనంగా ఏకలవ్య జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏకలవ్య జయంతి ఉత్సవాలు హన్మకొండలో గురువారం తెలంగాణ ఎరుకల ప్రజాసమితి హన్మకొండ జిల్లాఅధ్యక్షులు తిరుపతి సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా తెలంగాణ ఎరుకల ప్రజా సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు తిరుపతి సంపత్ ఏకలవ్య చిత్రపటానికి పూలమాల వేశారు కార్యక్రమంలో కంది ప్రవీణ్, అంగిడి తిరుపతి, భాస్కర్, ప్రభాకర్, సారయ్య, మల్లయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పులిచేరు రవి కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-కాజీపేట

దర్గా కాజీపేటకు చెందిన పులిచేరు రవి గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అతని కుటుంబ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో వేడుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ రవి ఇటీవల మతి చెందాడని ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎంటెక్ ఈఈఈ పూర్తిచేసిన రవి ఉమ్మడి రాష్ట్రంలో 2012 అప్పటి ప్రభుత్వం 339 ట్రాన్స్ కో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి రాతపరీక్ష నిర్వహించి ఫలితాలు ప్రకటించింది. మెరిట్ లిస్ట్‌లో రవి పేరు ముందువరుసలో ఉందిని, 2017లో కొత్త నోటిఫికేషన్ 177 పోస్టుల భర్తీకి ప్రకటన చేసింది. ఈ నోటిఫికేషన్ పై అభ్యంతరం వ్యక్తం చేయగా, 2012 అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం 2017లో ఇచ్చిన నోటిఫికేషన్ రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని అప్పటి పాత నోటిఫికేషన్ ప్రకారం వర్తి చేయాలని తీర్పును వెలువరించింది. తీర్పుకు విరుద్ధంగా 2017-18 అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు సుప్రీం కోర్టులో విచారణ జరిగింది కాని సరైన తీర్పు రాలేదు. 11 ఏళ్ల నుండి మానసికంగా మనోవేదనకు గురై రవి ఇటీవల మృతి చెందాడు. రవి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాల్పులు జరిపిన దుండగులను శిక్షించాలి



నవతెలంగాణ-శాయంపేట

భీమ్‌ఆర్మీ చీఫ్, ఆజాద్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ పైన కాల్పులు జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లోని సహారాన్పూర్‌లో ఒకమద్దతుదారుడి ఇంట్లో ఒక కర్మ కార్యక్రమానికి వెళ్లి వస్తుంటే గుర్తుతెలియని వ్యక్తులు తుపాకీలతో కాల్చారని అన్నారు. ఆజాద్ రావణ్ పైన దాడి చేసిన వారిని గుర్తించడంలో బిజెపి ప్రభుత్వమూ విఫలమైందని అన్నారు. మతోన్మాదుల దాడిలో మరోసారి ఆజాద్ గాయపడ్డారని, ఇప్పటికైనా యుపి రాష్ట్ర ప్రభుత్వం ఆజాద్‌కి జెడ్ సెక్యూరిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బహుజన సమాజ నిర్మాణంలో పని చేసే వారిపైన దాడులు సహజమయ్యాయని, ఇప్పటికైనా బిసి, ఎస్సి, ఎస్టీలు ఏకమై రాజ్యాధికార దిశగా పయనించాలని, లేకపోతే దాడులు అధికమయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎబిఎస్ఎఫ్ నాయకులు కర్ణాకర్, అంబేద్కర్ రామ్ రాకేష్, శివ నాగు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి నివాళి

శాయంపేట : మండలంలోని కాట్రపల్లి మాజీ ఎంపీటీసీ ఆవుల సాంబయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మరణించాడు. గురువారం మాజీ వైస్‌ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి సందర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ కో-ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే.గౌస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముల్కనూర్ పోస్టాఫీసులో ఆధార్ శిబిరం

నవతెలంగాణ-భీమదేవరపల్లి

హను మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ తపాలా కార్యాల యంలో ఈనెల 30 జులై 1వ తేదీల్లో ఆధార్ నమోదు క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు హుజురాబాద్ తపాల శాఖ ఏఎస్‌పి జె.అనంతరామ్‌నాయక్ తెలిపారు ముల్కనూర్ చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లాలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు









నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో గురువారం బక్రీద్ పండుగ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక వెంకటాపురం రోడ్డుకు వెళ్లేమార్గంలో గల ఈద్గాలో ఉదయం7-00 గంటలకు చేరుకొని 8:30 ప్రాంతంలో జరిగిన ప్రత్యేక (నమాజ్) ప్రార్థనలో పాల్గొన్నారు. తదనంతరం ఒకరినొకరు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆలింగనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తొర్రూర్ మున్సిపల్ కో- ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జలీల్, మజీద్ అధ్యక్షులు మహమ్మద్ అలీమ్ మరియు ముస్లిం మత పెద్దలు మహమ్మద్ అమీర్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ త్యాగనిరతికి చిహ్నంగా బక్రీద్ పండుగను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఎండి షబ్బీర్ అలీ, షేక్ యాకూబ్ పాషా, మహమ్మద్ గుంషావలి, మహమ్మద్ గఫార్, మహమ్మద్ జహీరుద్దీన్, మహమ్మద్ గని, మహమ్మద్ బాబా, మహమ్మద్ మౌలానా, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : త్యాగానికి ప్రతీకగా నిలిచిన బక్రీదు పండుగ వేడుకలను మండల కేంద్రం లోని ఎవిఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ బక్రీదు పండుగ త్యాగం,సహనాలను ఇచ్చే సందేశం అందిస్తుందని అను,దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ఈ పండుగ వేడుకలను జరుపు కుంటారని తెలిపారు.భక్తి భావంతో విశ్వాసం, కరుణా, ఐక్యతకు సాంకేతమైన పండుగ ను భక్తి శ్రద్ధలతో జరుపుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు అలాయ్‌బలాయ్ చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మేకలు, గొర్రెలు కుర్బానీ చేసి వాటి మాంసాన్ని పేదలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జమా మసీద్ పెద్దలు షఫియోద్దిన్, మౌలానా,ఖదీర్, ఖదీర్ బాబా,హకీం,బూడాన్ తదితరులు ఉన్నారు.

నర్సింహులపేట : ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్)పండుగ శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ఎంపీపీ కేకుల సుశీల యాదగిరి రెడ్డి. గురువారం మండల కేంద్రంలో పలు మసీదులో ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఆమె మాట్లాడుతూ త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా ఈ పండుగ సోదర భావం,ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందిని ఆమె అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు. ఎండి సలీం, అన్వర్. ఇశాఖ ఉద్దీన్, మనోహర్, ఎండి.ఖాస్‌లు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : త్యాగానికి ప్రతిగా బక్రీద్ పండగ అని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరూకీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సాంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులందరూ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ముస్లింలందరూ సామూహికంగా మండల కేంద్రంలో ఈద్గా పై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గా దగ్గరికి వచ్చిన ఎస్సై సంతోష్ కుమార్, ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు అయుబ్ పాషా, మండల కోఆప్షన్ సభ్యులు మోసీన్ బేగ్, బషీద్, ముఖం నాజ్, యాకూబ్ జానీ, ముస్తఫా, అక్బర్ పాషా తదితరులున్నారు.

పరకాల : బక్రీద్ వేడుకలను పురస్కరించుకొని గురువారం పట్టణంలోని దర్గా మైదానం లో ముస్లిం మత పెద్దలతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు అలాగే అలై బలై చెప్పుకొని తన బంధువులు సమాధుల దగ్గరికి వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం పండుగ వేడుకలను ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకున్నారు. సందర్భంగా ముస్లిం సోదరులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఇబ్బందులు జరగకుండా పోలీస్ శాఖ ,మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు.

ధర్మసాగర్ : పవిత్ర బక్రీద్ (ఈదుల్ అజ్ హా) పర్వదినం సందర్భంగా స్థానిక జామియా మస్జిద్ కమిటీ ధర్మసాగర్ వారి ఆధ్వర్యంలో గురువారం ఈద్గాహ్ వద్ద ప్రత్యేక నమాజ్ కార్యక్రమం ఆచరించడం జరిగింది. అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తదఅనంతరం తమకన్నా ముందు గతించిన పూర్వీకులను,బంధు-మిత్రుల పక్షాన దుఆ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలం లోని తురకల సోమారం, అన్నారం, వడ్లకొండ గ్రామాలలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం 8 గంటలకే పండగ నమాజ్ ను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. అనంతరం ఒకరినొకరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. దైవ ప్రవక్త మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకున్నారు. త్యాగం, ప్రేమ, సహనం వంటి సద్గుణాల సందేశమే బక్రీద్ పండుగ అని, ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగ ద్వేశాలకు అతీతంగా ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటారు. అనంతరం కుర్బానీ అనగా పేదలకు దానం చేసే కార్యక్రమాన్ని ముస్లింలు నిర్వహిస్తున్నారు.

మట్టెవాడ : ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే బక్రీద్ వేడుకల్లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన ఖిలా వరంగల్,మట్టెవాడ, చింతల్,ఎల్బీ నగర్ ఈద్గాలను సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఉన్నారు.

శాయంపేట : మండల పరిధిలోని గ్రామాలలో ముస్లిం సోదరులు గురువారం బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. శాయంపేట గ్రామంలోని మదీనా మైదానంలో మత గురువు అబ్దుల్లా నేతత్వంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు అలై బలై చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అంకుషావలి, రాజ్ మహమ్మద్, జాన్ సైదా, సర్వర్, హనీఫ్, కమురుద్దీన్, రఫీ, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర. గురువారం బక్రీద్ పండగ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాసిగూడం గ్రామంలో మసీదులో ముస్లిం మత పెద్దలకు మరియు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయంగా మాట్లాడారు. అనంతరం కాలనీవాసులు ఆమెకు శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మైనారిటీ మత పెద్దలు, జిల్లా నాయకులు ,మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మండల ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.





గోదావరిలో మునిగిన వ్యక్తి...

కాపాడిన గంగపుత్రులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానంలో తొలి ఏకాదశి సందర్భంగా గురువారం స్నానాలకు కాళేశ్వరం గోదావరికి వచ్చిన ఓ భక్తుడు గోదావరిలో లోతులో మునిగిపోయాడు. అక్కడే ఉన్న గంగపుత్రులు బోట్‌లో వెళ్లి గోదావరిలో దూకి సదరు వ్యక్తిని కాపాడారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్ : డాక్టర్ మూభీన్‌ఖాన్

నవతెలంగాణ- పలిమెల

పంకెన గ్రామంలో ముస్లింలందరూ బక్రీద్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఆప్యాయతగా ఒకరినొకరు పలకరించుకొని, ప్రార్థనలు చేసి, ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మూభీన్‌ఖాన్ మాట్లాడారు. ఇస్లాం మతాన్ని విశ్వసించే ప్రజల పండుగలో బక్రీద్ ముఖ్యమైనదని అన్నారు. షంషీర్ ఖాన్, దస్తగిరి, మహిమూద్ ఖాన్, సల్మాన్, సమీర్, అజ్మత్,రఫీక్,సాదిక్, చిన్నారులు,తదితర ముస్లిం పెద్దలందరు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వర దేవ స్థానంలో గురువారం తొలి ఏకాదశి సందర్భంగా కాళేశ్వర దేవస్థాన ఆలయంలో ఏఐసీసీ సెక్రటరి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు చేశారు. మంథని నియోజక వర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగాఉండాలని ఆకాంక్షించారు. దేవస్థానం అర్చకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

మృతి చెందిన కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మహదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమా దంలో సాబీర్ మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని గురువారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జెడ్పీటీసీ గుడాల అరుణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు, మండల అధ్యక్షులు ఎండీ అక్బర్‌ఖాన్ పాల్గొన్నారు.

నేడు పంచాయతీ ఉద్యోగుల ర్యాలీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

తమ సమస్యల పరిష్కారం కోసం నేడు జిల్లా కేంద్రంలోని పంచాయతీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవో59 ఎత్తివేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలని, అలాగే అర్హులైన అందరిని పర్మినెంట్ చేయాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ర్యాలీ నిర్వహించనునట్లు తెలిపారు. క్రిస్టన్ గ్రౌండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనం తరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఇందుకుగాను మండలంలోని అన్నిగ్రామాల ఉద్యోగులు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. వీరివెంట కారోబార్లు ప్రభాకర్, నాగయ్య, రాజు, చంద్ర శేఖర్‌లు ఉన్నారు.

ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ- గోవిందరావుపేట

కొద్దిరోజుల క్రితం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఈతకు వెళ్లి మృతి చెందిన మాలోతు చందు-వర్షల కుమారుడు రాహుల్ కుటుంబాన్ని గురువారం ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ చందు కుటుంబానికి కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మండల ఇన్‌చార్జి కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జెట్టి సోమయ్య, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, సర్పంచ్ భూక్య సుక్య ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, కాడబోయిన రవి, బర్ల సమ్మిరెడ్డి, తండా రవి, జంపాల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

'సాయిచంద్' మరణం బాధాకరం

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఉద్యమ, ప్రజాగాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ అకాలమరణం చాలా బాధాకరమని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌ న్సిల్(ఎన్‌హెచ్ఆర్‌సీ) మండల అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగా ఢ సానుభూతి ప్రకటించారు. మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని తన పాటతో పరిగె త్తించిన పాలమూరు మట్టి పరిమళం మరణం తెలంగాణ రాష్టానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన వాతాల బాలనర్సయ్య మరణించారు. బాధిత కుటుంబ కుటుంబసభ్యులకు మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు రూ.2500 ఆర్థికసహాయం గురువారం అందజేశారు. వీరితోపాటుగ్రామ అధ్యక్షులు అయిలా రమేష్, ఎంపీటీసీ ఎర్ర సోమలక్ష్మికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లయ్య సిరిపురం స్వామి, మాజీ సర్పంచ్ ఎర్ర యాదయ్య, మల్యాపురం రవిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా గద్దం కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన ఎరుగురాళ్ల వెంకటేష్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

మహాత్మా హెల్పింగ్ హాండ్స్ చేయూత

నవతెలంగాణ -పాలకుర్తి

మండల కేంద్రంలోని ఏసీరెడ్డినగర్ కాలనీకి చెందిన మామి ండ్ల మల్లయ్య కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురు వారం తెల్లవారుజామున మృతి చెందగా ఈవిషయం తెలుసుకున్న మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ వెంటనే స్పందించి మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మహాత్మా హెల్పింగ్ హాండ్స్ కమిటీ స భ్యులు పోతుగంటి నర్సయ్య, మామిండ్ల సోమయ్య, సింగారపు దీపక్, వీరమల్ల బాబయ్య, ఎడవెల్లి సోమేశ్వర్, ఎలమకంటి సందీప్, తొట్టె రాజుకుమార్ తది తరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కడియం పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని పటేల్‌గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బోయిని రాజు తండ్రి రాములు ఇటీవల మరణించగా వారి కు టుంబ సభ్యులను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గురువారం పరామర్శించారు. వీరి తోపాటు జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శంకరయ్య, సర్పంచ్ లు చిట్ల స్వరూపరాణి, గణపతి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రయ్య, సోమయ్య, కృష్ణా రెడ్డి, కృష్ణ, భూపాల్ రెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు బీజేపీలో బీఆర్ఎస్ నాయకుల చేరిక

బిజెపి జిల్లా అధ్యక్షులు దశమంతరెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

నేడు చేర్యాలలో జరగబోయే బహిరంగ సభలో బచ్చన్నపేట మండలం నుండి బీఆర్ఎస్‌కు చెందిన 500 మంది నాయకులు బిజెపిలో చేరబో తున్నట్లు జిల్లా అధ్యక్షులు దశమంతరెడ్డి, ఉపాధ్యక్షులు బేజాడి బీరప్పలు తెలిపారు. గురు వారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ అభివృద్ధిని చూసి రాష్ట్రంలో ప్రతి గ్రామం నుండి బిజెపిలో చేరడానికి నాయకులు, యువకులు ముందుకు వస్తున్నారన్నారు. కేం ద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర అభివృద్ధికి ఖర్చులు చేయకుండా వృధాగా ఖర్చు చేస్తూ బీఆర్ఎస్ కాలం గడుపుతుందన్నారు. ఈకార్యక్రమంలో పీఎసీఎస్ వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు, మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

'ముస్లింల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం'

నవతెలంగాణ -పాలకుర్తి

రాష్ట్రంలో ముస్లింలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేం ద్రంలోని ఈద్గాలో ఉషాదయాకర్‌రావు బక్రీద్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన నియోజకవర్గం లోని ముస్లింలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్‌కుమార్, జెడ్పీకోఆప్షన్ సభ్యులు ఎండీ.మదర్, సర్పంచ్ వీర మనేని యాకాంతరావు, పట్టణ అధ్యక్షులు కర్ణాకర్‌రెడ్డి, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.







బక్రీద్ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే దుద్దిళ్ల

మహదేవపూర్ : మండలంలోని కాళేశ్వరంలో మహాదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షకీల్ ఇంటికి వెళ్లి బక్రీద్‌పండుగ సందర్భంగా ఏఐసీసీ సెక్రటరి మాజీ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం శుభాకా ంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మల్హర్‌రావు : ఇస్లాం మతాన్ని ప్రజల పండుగల్లో భాగంగా మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా ఈద్-ఉల్-ఆదా, బక్రీద్ పండుగను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ పండగన్నారు. మండలంలోని తాడిచెర్ల, కొయ్యుర్ మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిఆలాయ్ బలాయ్ ఒక్కరినొక్కరు చేసుకొన్నారు.

ఘనంగా బీరప్ప బోనాలు

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలోని కురుమ కులస్థుల కుల దైవం అయినటువంటి బీరప్ప దేవునికి ఘనంగా బోనాలు చెల్లించారు. గురువారం పట్టణంలోని బీర ప్ప ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు తమ ఇష్ట దైవమైన బీరప్పకు బోనాలు, కళ్ళు శాఖలు చెల్లించారు. బోనాల పండుగ సంధర్భంగా బీరప్ప దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కంచ రాములు, కురుమ సంఘం రాష్ట్ర యూత్ ఉపా ధ్యక్షులు ఆలేటి రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్నం నర్సింహులు, జిల్లా ప్రధా న కార్య దర్శి జాయమల్లేశ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి సిద్దిరాములు, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి బొరెల్లి సిద్దులు, బాల్దే ఆంజనేయులు, మోటే దేవేందర్ పట్టణ అధ్యక్షులు బాల్దే మల్లేషం, కోశాధికారి కేమిడి ఉపేందర్, దయ్యాల శ్రీను యూత్ జిల్లా నాయకులు నోముల మహేశ్, స్థానిక శ్రీను, బెజాడి హరీష్ మంగ శ్రీశైలం, జూకంటి మధు, కర్రే రాములు, బాల్దే యోగేష్, కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు

జడ్పీ చైర్‌పర్సన్ పత్యేక పూజలు

ములుగు : బీరన్న పండుగను పురస్కరించుకొని ములుగు మండలం లోని అబ్బాపూర్ గ్రామంలో గురువారం ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి బీరన్న బోనం ఎత్తుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.





ఎదుగుదల చూసి ఓర్వలేకే కొమ్మూరిపై విమర్శలు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

పిసిసి సభ్యులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎదుగుదలను చూసి ఓర్వలేక, రాజకీయంగా ఎదుర్కోలేక బిఆర్ఎస్ నాయకులు ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బంక శివరాజ్ యాదవ్, కిసాన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, సీనియర్ నాయకులు లింగాల నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆకుల లక్ష్మయ్య తదితరులు ఆరోపించారు. ప్రజల కోసం ఆరాటపడే వ్యక్తి కొమ్మూరి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మెప్పు పొందడానికి కొమ్మూరిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అక్రమంగా భూమి కబ్జా చేస్తే ఆయన కూతురు చేర్యాల మున్సిపాలిటీకి రాసిస్తున్నానని చెప్పిన విషయం గుర్తు చేశారు. చేర్యాలలో సంత ప్రారంభానికి వచ్చిన తుల్జా భవాని రెడ్డి స్వయంగా ప్రతాప్ రెడ్డి ఎవరో తనకు తెలియదని చెప్పిన తర్వాత కూడా బిఆర్ఎస్ నాయకులు రాజకీయ పబ్బం గడపడానికి విమర్శలు చేయడం సిగ్గుచేటన్నరు. మండల ఉపసర్పంచ్ అధ్యక్షులు అనిల్, పిట్టల సతీష్, జాయ మల్లేశం, ప్రవీణ్, కోటానాయక్, జనార్ధన్ పాల్గొన్నారు.

గత చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి

బచ్చన్నపేట : బీఆర్ఎస్ నాయకులకు వారి గత చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని కాంగ్రెస్ ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మెప్పు పొందడానికి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. బచ్చన్నపేట ఎంపిడిఓ రామకష్ణ హత్య బీఆర్ఎస్ గుండా నాయకులు చేసింది కాదా అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో హైస్కూల్ ప్రాంతంలో నడుస్తున్న సంతను ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయనే ఉద్దేశంతో అప్పటి సర్పంచ్ మంచాల భూమయ్య దొరవార్లను ఒప్పించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా తోటలోకి మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుందన్నారు. ప్రతాప్ రెడ్డి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రతాపరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చ రించారు. ఆలింపూర్ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్, వార్డు మెంబర్లు గోలి బుచ్చిరాజు, తమ్ముడు మహేందర్, నాయకులు మోహన్‌రెడ్డి, అమృతరెడ్డి, మినీలాపురం సిద్దులు, మంత్రి అయిలు మల్లయ్య, కర్ణాకర్, సంజయ్, తమ్మిడి సిద్దులు, బావుండ్లపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

నవతెలంగాణ -పాలకుర్తి

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమేన శ్రీ చండికాసమేత స్వయంభు సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా దేవా దాయ, ధర్మాదాయశాఖ అధికారులు, అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సందర్శకులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు, అర్చకులు దేవగిరి అనిల్‌శర్మ పాల్గొన్నారు.

మహదేవపూర్ : అలాగే శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలకేంద్రంలోని రామాలయంలో, బొమ్మాపూర్ వెంకటేశ్వరాలయంలో,అంబట్ పల్లిలోని అమరేశ్వరాలయంతో పాటు కాళేశ్వరం, సురారం గ్రామాలలోని ఆలయాలలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.



డీఎస్పీ దంపతుల పూజలు

గణపురం :కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో గురువారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, రజిత దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు నరేష్ డీఎస్పీ దంపతులను సాధారంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.

మల్హర్‌రావు : తొలిఏకాదశి ఉత్సవాలు పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడి చెర్ల ముదిరాజ్ ఆరాధ్యదైవమైన పెద్దమ్మతల్లి, వేంకటేశ్వర, కొయ్యుర్‌నాగులమ్మ ఆలయాల్లో అంగరంగ వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు గురువారం నిర్వహించారు. పాడి, పంటలు సంవృద్ధిగా పండాలని, ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకొన్నారు.


సాయి చందు అకాల మరణం

సామాజికోద్యమాలకు తీరని లోటు

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సామాజిక ఉద్యమ గాయకుడు తెలంగాణ ప్రభుత్వ గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మెన్ సాయి చంద్ అకాల మరణం సామాజికోద్యమాలకు తీరని లోటని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సమాజంలో సామాజికంగా వెనుకబడిన తరగతులను చైతన్యం చేయటానికి తన మధురమైన గొంతు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. చిన్న వయసులోనే గొప్ప కళాకారుడుగా ఎదిగాడని చెప్పారు. అనేక అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభల్లో ఆయన గొంతుతో ఆలపించిన పాటలతో అనేకమందికి ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపాయన్నారు. కుల వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక పాటలు పాడారని చెప్పారు. ఆయన అకాలమరణం సామాజిక ఉద్యమాలకు తీరనిలోటని వారు పేర్కొన్నారు. భౌతికంగా ఆయన లేకపోయినా ఆయన ఆలపించిన గీతాలు సామాజిక మాధ్యమంలో, పేదల హదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని చెప్పారు. సాయి చందు మతి పట్ల ప్రఘాడ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రఘాడ సానుభూతి ప్రకటించారు.



కొవ్వొత్తులతో నివాళి

మల్హర్‌రావు :మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి,పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు గురువారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ ఆకస్మిక మృతికి సంతాపంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచర్లలో హనుమాన్ సెంటర్ చౌరస్తా, కొయ్యూరు సెంటర్ లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



శ్రీశివ రామకృష్ణ విద్యాలయం పునర్‌పారంభం : సర్పంచ్

నవతెలంగాణ - నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో శివరామకృష్ణ విద్యాలయం కొన్నేండ్లుగా విద్యనందించలేదు. గ్రామస్తులు,పలువురి సహకారంతో గురువారం పునర్‌ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామిని శివరాజు మాట్లా డుతూ పాఠశాలకు కాంపౌండ్ వాల్, రెండు బాత్ రూంలు, రెండు టేబుల్స్,10 కుర్చీలు ఇవ్వడమే కాకుండా భవిష్యత్తులో పాఠశాల నిర్వ హణలో కీలక పాత్ర పోషిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం చేస్తా మని పలువురు దాతలు ముందుకు రాగా మరికొం దరు ఆర్థిక సహాయం, వసతుల సౌకర్యాలు కల్పిస్తా మని ప్రకటించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని పాఠశాల నిర్వాహకులు సూచించారు. గ్రామస్తుల సహాయసహకారాలు గతంలో లాగానే ఎల్లవేళలా ఉండాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జనగామ జిల్లా సహ కార్యదర్శి బత్తుల నరేందర్, శ్రీ సరస్వతీ శిశు మందిర్ మాజీ ప్రధాన ఉపాధ్యాయులు పెద్ది రంగారెడ్డి, శివరామకష్ణ విద్యాలయం కమిటీ సభ్యులు భైర గోని ఆంజనేయులు, పగిడిపల్లి నరహరి, గొల్లపెల్లి వెంకటరత్నం, చింతకింది రవీ ంధర్, ప్రధానో పాధ్యాయులు భైరగొని క్రాంతి కుమార్ , ఆచార్యులు పూదరి సం పూర్ణ, పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రానికి చెందిన పండుగ రాజు అనారోగ్యంతో వైద్యానికి ఖర్చు కాగా, ఈ విషయం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎం ఆర్ఎఫ్ నిధి నుండి రూ.35 వేలను మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి మంజూరైన చెక్కును బాధితుడు రాజుకు నాగపురి కిరణ్ కుమార్ గురువారం అందజేశారు. ఈసందర్భంగా బాధితుడు మాట్లా డుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్‌కి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌లకు ప్ర త్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామెర ప్రభ ఎదాస్, ఉపసర్పంచ్ అంకం శ్రీనివాస్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ చిలువేరు లిం గం, చిలువేరు మహేందర్, సుంకరి నరసింహులు, ఉప్పల ఐలయ్య, యాదయ్య, మచ్చ యాదయ్య, జాగిరి సత్యనారాయణ, రాకేష్, వినయ్, శ్రీకాంత్, తరుణ్, జైపాల్, వినేష్, ఉదయ్‌కుమార్ పచ్చిమడ్ల సాయికిరణ్, చింతల వేణు, గుండె రాజు, గుండె అజయ్, బాబు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బక్రీద్ వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలో ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జామా మస్జిద్ మదీనా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు సందేశాన్ని బోధించారు.

చెల్పూర్ గ్రామంలో ఇంటింటికి బీజేపీ

నవతెలంగాణ-గణపురం

ప్రతి పోలింగ్ కేంద్రంలో వంద కుటుంబాలను ఆత్మీయ మహా జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండలంలోని చెల్పూర్ గ్రామంలో మండల అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమం చేపట్టారు. భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి పాల్గొని ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కోసం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తుందన్నారని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా మూడు కోట్ల పేద కుటుంబాలకు పక్కా ఇల్లు నిర్మించిందని, 12 కోట్ల మంది రైతులకు ఏడాదికి 6000 రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ఎరువులకు పెద్ద ఎత్తున సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం అందించిందన్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 90శాతం నిధులు గ్రామాల అభివృద్ధికి అందించిందన్నారు. ప్రపంచంలోనే అత్యంత భారీ టీకా కార్యక్రమం ద్వారా 220 కోట్లు పైన కరోనా టీకా డోసులు అందజేశామన్నారు. 7 లక్షల వరకు ఆదాయ పన్ను పూర్తి పన్ను రాయితీ, పేదలకు ఉచిత గ్యాస్ లు అందించామన్నారు. తొమ్మిది సంవత్సరాల్లో సేవ, సుపరిపాలన,పేదల సంక్షేమం ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పని పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విప్లవ్ రెడ్డి, రామారావు, శివ, పూర్ణచందర్ ప్రశాంత్ ధనలక్ష్మి నాగలక్ష్మి పద్మక్క భారతక్క తదితరులు పాల్గొన్నారు

సాయి చందు మృతి తీరని లోటు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య

నవతెలంగాణ- తాడ్వాయి

తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ మతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని తాడ్వాయి మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లయ్య అన్నారు. గురువారం ఉద్యమ నాయకుడు, గాయకుడు గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కాలం నుంచి తన పాటలతో ప్రజల్లో చైతన్యం, పార్టీ నేతల్లో పోరాట స్ఫూర్తిని కదిలిస్తూ వచ్చిన సాయిచంద్ మరణం యావత్ తెలంగాణకే తీరని లోటు అన్నారు. కాగా మండలంలోని ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీల నాయకులు కళాకారులు సాయి చందు మతికి సంతాపం తెలియజేశారు.



